Follow: @ANNTELUGU

24-01-2026

ANN తెలుగు

# మహా పత్రిక

శనివారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 29 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## భారీ టార్గెట్‌ను ఊదేసిన భారత్

### రాయ్‌పూర్‌లో సూపర్ విక్టరీ

**న్యూజిలాండ్‌తో రెండో టీ20లో భారత్ 7 వికెట్ల తేడాతో విజయం**

**మహా:** భారత్ న్యూజిలాండ్ రెండో వన్డేలో భారీ టార్గెట్‌ను భారత్ ఉఫ్ మని ఊదేసింది. రాయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు 208 పరుగులు చేయగా, భారత్ కేవలం 15.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి ఘన విజయాన్ని సాధించింది. 6 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన టీమిండియాను.. ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్ గట్టెక్కించారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 82 పరుగులతో నాటౌట్‌గా మ్యాచ్ విన్నర్‌గా నిలిచాడు. హై టార్గెట్ ఛేజింగ్ మ్యాచ్‌లో టీమిండియా వన్ సైడ్ విక్టరీ సాధించింది. ఆరంభంలోనే ఓపెనర్లు ఇద్దర్నీ కోల్పోయినా.. ఇషాన్ కిషన్ వన్ మ్యాన్ షోతో మ్యాచ్‌ని ఒక్కసారిగా మార్చేశాడు. కేవలం ఆరు పరుగులకే సంజు శాంసన్, అభిషేక్ శర్మ అవుటైనప్పటికీ.. ఇషాన్ కిషన్ సూర్యకుమార్ యాదవ్ కివీస్ బౌలర్లపై విరుచుకుపడి టీమిండియాకు విజయాన్ని అందించారు.

మిగతా 2లో

**టాప్ న్యూస్**



### భారత్‌ది డెడ్ ఎకానమీ

- ప్రధాని మోదీదే బాధ్యత
- రాహుల్ గాంధీ విమర్శలు

02



### నారా లోకేశ్ కు జూనియర్ ఎన్టీఆర్ విషెస్

- ఆనందంలో అభిమానులు

02



### 2027 గోదావరి పుష్కరాలు

- చంద్రబాబు సమీక్ష

02



## ఐదు తప్పులు దాటితే లైసెన్స్ రద్దే

- సిగ్నల్ దాటినా, హెల్మెట్ లేకపోయినా శిక్ష తప్పదు
- జనవరి 1 నుంచే అమల్లోకి కొత్త నిబంధన
- రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఎంవీ చట్టంలో సరికొత్త మార్పులు

వివరాలు 2లో



## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సజ్జనార్ నోటీసులు

### తనపై ఏడు క్రిమినల్ కేసులున్నాయన్న ఆరోపణలపై తీవ్ర స్పందన

**హైదరాబాద్, మహా:** ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన ఆరోపణలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్, సిట్ చీఫ్

మిగతా 2లో



## నా ప్రశ్నలకు నీళ్లు నమిలారు

### అడిగిందే అడిగి చికాకు పెట్టారు

- సిట్ విచారణపై మాజీ మంత్రి కేటీఆర్
- ఏడున్నర గంటలకు పైగా విచారణ.. లీకుల తీరుపై ఆగ్రహం
- భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు.. ఉద్రిక్తత
- కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించాం.. సీపీ సజ్జనార్ ప్రకటన

**హైదరాబాద్ - మహా:** ఎందుకు లీకులు ఇస్తున్నారని సిట్ అధికారులను ప్రశ్నించినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. హీరోయిన్ల పేరుతో దుష్ప్రచారం చేశారు కదా? అది నిజమేనా అని సిట్‌ను అడిగానని ఆయన తెలిపారు. తాము అలాంటి వార్తలు మీడియాకు చెప్పలేదని సిట్ అధికారులు చెప్పారని వివరించారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ అనంతరం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తప్పుడు వార్తలు ఇవ్వొద్దని మీడియా సంస్థలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నట్లు, తమకు కూడా కుటుంబాలు ఉన్నాయని కేటీఆర్ తెలిపారు. రెండేళ్ల అసమర్థ పాలన నుంచి దృష్టి మళ్లించేందుకే ప్రభుత్వం కాలక్షేప కథాచిత్రాలు నడుపుతోందని ఎద్దేవా చేశారు. సిట్ విచారణకు పూర్తిగా సహకరించినట్లు తెలిపారు.

వివరాలు 2లో



## కార్తీకదీపం సరే...

### ముందు బీఆర్ఎస్ దీపం ఆరిపోకుండా చూసుకోండి

**కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్**

**కవితను చెల్లెలుగా గౌరవిస్తానన్న పీసీసీ చీఫ్**



**హైదరాబాద్, మహా :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న విమర్శలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన వ్యక్తిత్వ హననం జరుగుతోందని కేటీఆర్ అనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రాజ్యాంగ పరిధిలోనే విచారణ సాగుతోందని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ఉంటే అధికారంలోకి రాగానే చర్యలు ఉండేవని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్ ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ఇద్దరి మధ్య సంభాషణ వినడం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు.

కేసీఆర్ కుటుంబం అలీబాబా 420 దొంగల మాదిరిగా దోపిడీకి పాల్పడిందని మహేశ్ గౌడ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ స్టువర్ట్‌పురం దొంగల బ్యాచ్‌లా మారిందన్నారు. ఆరనీకుమా ఈ దీపం కార్తీకదీపం అనే ముందు, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దీపం ఆరిపోకుండా చూసుకోవాలని సెటైర్లు వేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్ మాట్లాడటం పూర్తిగా హాస్యాస్పదమన్నారు. తోడబుట్టిన చెల్లెలు కవిత ఫోన్ ట్యాప్ చేశారని గగ్గోలు పెడుతుంటే ఇప్పటివరకు సరైన సమాధానం చెప్పలేదని గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు చాలా తీవ్రమైనదని, దీనిని ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదని స్పష్టం చేశారు. అధికారులకు కూడా పరిమితులు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ కీలక ప్రశ్న లేవనెత్తారు. దేశ భద్రతకు ముప్పుగా మారే శక్తులపై మాత్రమే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని, అలాంటప్పుడు సినిమా వాళ్ల ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. సినీ తారల ఫోన్లు ట్యాప్ చేయడం వెనుక ఉద్దేశం ఏంటని నిలదీశారు.

మిగతా 2లో

## అవినీతి తిమింగలం

02



- జాయింట్ సబ్‌రిజిస్ట్రార్‌పై అక్రమ ఆస్తుల కేసు
- రూ.7.83 కోట్లకు మించి ఆస్తులు గుర్తింపు

## బాసరలో ఘనంగా వసంత పంచమి

- అర్ధరాత్రి నుండే భక్తుల తాకిడి.. దర్శించుకున్న ప్రముఖులు
- రద్దీ దృష్ట్యా అదనపు క్యూలైన్లు ,ప్రత్యేక ఏర్పాట్లు
- వేకువ జాము మూడు గంటల నుండే అక్షరాభ్యాసాలు
- ఎస్పీ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు

02



## మాజీ ఎమ్మెల్యేకు షాకిచ్చిన స్పీకర్

### నోటీసులు జారీ



వికారాబాద్, మహ : బీఆర్ఎస్ నేత, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం లీగల్ నోటీసులు పంపించారు. తనపై నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తిగత ప్రతిష్టకు ఆనంద్ భంగం కలిగించారని నోటీసుల్లో స్పీకర్ పేర్కొన్నారు. ఇటీవల మెతుకు ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నుంచి స్పీకర్‌కు ముడుపులు ముట్టినాయి కాబట్టే నిర్ణయం తీసుకోవడం లేదని స్థానికంగా ప్రచారం జరుగుతోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుల్లెట్ రాజా అంటూ వ్యక్తిగత ఆరోపణలు చేశారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన స్పీకర్ ఇవాళ లీగల్ నోటీసులు పంపించారు.

## ఫోన్ ట్యాపింగ్ జరిగిందనడానికి ఆధారాలన్నీ ఉన్నాయి

- విచారణ సందర్భంగా పోలీసులే నాకు ఆధారాలు, సాక్షాలు చూపారు
- మంది కొంపలు ముంచిన కేటీఆర్ వ్యక్తిత్వ హననం గురించి మాట్లాడటమా?
- రేవంత్ రెడ్డికి పౌరుషం లేదు... చేవ చచ్చిపోయింది
- బీజేపీ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కుటుంబ అవినీతి, అరాచకాలపై చర్యలు తప్పవు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

వివరాలు 2లో




ANN తెలుగు

# మహా పత్రిక

02

శనివారం, హైదరాబాద్ | 24-01-2026 | జనరల్ వార్తలు | GENERAL NEWS | WWW.MAHAADAILY.COM


# నా ప్రశ్నలకు నీళ్లు నమిలారు



**హైదరాబాద్ మహా:** ఎందుకు లీకులు ఇస్తున్నారని సిట్ అధికారులను ప్రశ్నించినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. హీరోయిన్ల పేరుతో దుష్ప్రచారం చేశారు కదా? అది నిజమేనా అని సిట్‌ను అడిగానని ఆయన తెలిపారు. తాము అలాంటి వార్తలు మీడియాకు చెప్పలేదని సిట్ అధికారులు చెప్పారని వివరించారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ అనంతరం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తప్పుడు వార్తలు ఇవ్వొద్దని మీడియా సంస్థలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నట్లు, తమకు కూడా కుటుంబాలు ఉన్నాయని కేటీఆర్ తెలిపారు. రెండేళ్ల అసమర్థ పాలన నుంచి దృష్టి మళ్లించేందుకే ప్రభుత్వం కాలక్షేప కథాచిత్రాలు నడుపుతోందని ఎద్దేవా చేశారు. సిట్ విచారణకు పూర్తిగా సహకరించినట్లు తెలిపారు.

**మంత్రి పొంగులేటి కుమారుడి గుండాగిరిపై చర్యలేవీ?**

ఇప్పుడు తమ ఫోన్లు ట్యాప్ కావటం లేదా? అని సిట్‌ను అడిగానన్న కేటీఆర్ తన ప్రశ్నలకు అధికారులు నీళ్లు నమిలారని చెప్పారు. ఏవో కొన్ని పేర్లు చెప్పి వాళ్లు తెలుసా అని అడిగిందే అడిగారని అన్నారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికినా, వాటిపై హరీశ్‌రావు ఆధారాలు ఇచ్చినా చర్యలు ఎందుకు లేవని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. స్వయంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమారుడు గుండాగిరి చేస్తున్నా చర్యలెందుకు లేవు, సిట్ ఎందుకు లేదు? అని ప్రశ్నించారు.

**ఖాకీబుక్ అందరికీ ఒకేలా ఉండాలి**

సీఎం బావమరిది సృజన్ రెడ్డి కింగ్ పిన్ అని ఆధారాలు ఇచ్చినా సిట్ ఎందుకు ఉండదు? అని కేటీఆర్ అన్నారు. న్యాయం, ధర్మం, ఖాకీబుక్ అందరికీ ఒకేరకంగా ఉండాలని కోరారు. అడిగిందే అడిగారని, తిప్పితిప్పి అడిగి చిరాకు పెట్టారని ఆక్షేపించారు. తమ విచారణ పట్ల లీకులు వండి మీడియాకు ఇస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఈరోజు తనను ఎవరితోనూ కలిపి విచారించలేదని స్పష్టం చేశారు. ఇవాళ విచారణలో తన పక్కన ఎవరూ లేరని అన్నారు. విచారణలో తాను తప్ప ఏ రావు లేరన్నారు. మళ్లీ విచారణకు పిలుస్తామని సిట్ అధికారులు చెబితే వస్తానని చెప్పానన్నారు.

**కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించాం.. సీపీ సజ్జనార్ ప్రకటన**

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత కేటీఆర్ విచారణపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ అధికారిక ప్రకటన చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆధారాలు, రికార్డులు కేటీఆర్ ముందు ఉంచి విచారించామని సజ్జనార్ తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని అన్నారు. సాక్ష్యులు ఎవరినీ ప్రభావితం చేయొద్దని కేటీఆర్‌కు చెప్పినట్లు సజ్జనార్ తెలిపారు. ఈ కేసులో తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని కోరారు. బయట జరిగే ప్రచారానికి సిట్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కేసులో పారదర్శకంగా విచారణ కొనసాగుతోందని అన్నారు.



## కార్తీకదీపం సరే...

### ముందు బీఆర్ఎస్ దీపం ఆరిపోకుండా చూసుకోండి

**కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్**

**కవితను చెల్లెలుగా గౌరవిస్తానన్న పీసీసీ చీఫ్**

(మొదటిపేజీ తరువాయి)

నక్సలైట్లతో లావాదేవీలు జరుగుతున్నాయన్న అనుమానంతో తన ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని తెలిపారు. కల్వకుంట్ల కవితను తాను ఎప్పుడూ చెల్లెలుగానే గౌరవిస్తానని, ఆమె ఇప్పటికైనా నిజాలు మాట్లాడుతున్నందుకు స్వాగతిస్తున్నామని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో తగాదాలకు అసలు కారణం వాటాల పంపకంలో తేడాలేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పాలనలో కేవలం మూడు నెలల్లోనే 547 ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఆరోపించారు. తన మిత్రుడి ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని తెలిపారు. కాళేశ్వరం అవినీతిపై కేసీఆర్ కుటుంబంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్‌ను తాను నేరుగా ప్రశ్నిస్తున్నానని చెప్పారు. అలాగే బీజేపీ నేతలపై ఉన్న ఈడీ కేసులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు.

## భారీ టార్గెట్‌ను ఊదేసిన భారత్

(మొదటిపేజీ తరువాయి)

న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఈ పోరులో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (82*), వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ (76) సృష్టించిన విధ్వంసానికి కివీస్ బౌలర్లు చేతులెత్తేశారు. ప్రత్యర్థి నిర్దేశించిన 209 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ కేవలం 15.2 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఈ గెలుపుతో 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 20తో ఆధిక్యంలోకి వెళ్లింది. అనంతరం 209 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన భారత్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సంజూ శాంసన్ (6), అభిషేక్ శర్మ (0) కేవలం 6 పరుగులకే పెవిలియన్ చేరడంతో జట్టు కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ తనదైన శైలిలో బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. కేవలం 32 బంతుల్లోనే 11 ఫోర్లు, 4 సిక్సర్ల సహాయంతో 76 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 122 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి భారత విజయాన్ని ఖాయం చేశారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సజ్జనార్ నోటీసులు

### తనపై ఏడు క్రిమినల్ కేసులున్నాయన్న ఆరోపణలపై తీవ్ర స్పందన

(మొదటిపేజీ తరువాయి)

వీసీ సజ్జనార్ తీవ్రంగా స్పందించారు. తనపై ఏడు క్రిమినల్ కేసులు ఉన్నాయంటూ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి రెండు రోజుల్లో ఆధారాలు సమర్పించాలని కోరుతూ శుక్రవారం ఆయనకు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం ఉదయం ప్రవీణ్ కుమార్ ఓ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. సజ్జనార్‌పై ఏడు క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఆయన నేతృత్వంలోని సిట్ విచారణ సరికాదని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులకు నోటీసులు ఇవ్వడాన్ని ఆయన తప్పుబట్టారు. సజ్జనార్‌పై ఉన్న కేసుల విచారణకు మరో సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలను సజ్జనార్ తీవ్రంగా ఖండించారు. ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలు పరువుకు నష్టం కలిగించేలా, బాధ్యతారహితంగా, తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని నోటీసులో పేర్కొన్నారు. "ఈ తప్పుడు ఆరోపణల ద్వారా సిట్, దాని చీఫ్ ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా, చట్టబద్ధమైన విధులకు ఆటంకం కలిగించే ప్రయత్నం చేశారు. దర్యాప్తు విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు" అని సజ్జనార్ తెలిపారు.



## బాసరలో ఘనంగా వసంత పంచమి

- అర్ధరాత్రి నుండే భక్తుల తాకిడి
- దర్శించుకున్న ప్రముఖులు
- రద్దీ దృష్ట్యా అదనపు క్యూలైన్లు, ప్రత్యేక ఏర్పాట్లు
- వేకువ జాము మూడు గంటల నుండే అక్షరాభ్యాసాలు
- ఎస్పీ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు

**నిర్మల్ మహా:** నిర్మల్ జిల్లాలో చదువుల తల్లి కొలువై ఉన్న బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. అమ్మవారి దర్శనం కోసం ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని వేయి రూపాయల మండపాలు మూడు, 150 రూపాయల మండపం ఒకటి ఏర్పాటు చేసారు.ఆలయ ఆవరణలో అదనపు క్యూలైన్ లు ఏర్పాటు చేసారు. భక్తుల తాకిడి కారణంగా అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటి గంటకే మంగళ వాయిద్య సేవ, సుప్రభాత సేవ, ముగ్గురు అమ్మవార్లకు ఆలయ అర్చకులు అభిషేక పూజలు జరిపించారు వేకువజామున మూడు గంటల నుండి అక్షరాభ్యాస పూజలు ప్రారంభించారు. స్వచ్ఛంద సంస్థలు, ఆలయ అధికారులు క్యూలైన్లోచిన్నారులకు పాలు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేసారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులు వాహనాలు నిలుపుకునేందుకు బస్టాండ్, గోదావరినది రోడ్, ఆలయ అర్చి గేటు వద్ద ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యంగా బారికేడ్లు, క్యూలైన్లు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఉంచి, కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేసారు.

### అమ్మవారి సేవలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నిర్మల్, ముథోల్ ఎమ్మెల్యేలు

వసంత పంచమిని పురస్కరించుకొని బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని శుక్రవారం రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శాస్త్రోక్తంగా అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. అర్చకులు ఆమెకు ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించారు. ఎంతో ప్రఖ్యాతి చెందిన బాసర ఆలయానికి దర్శనానికి రావడం ఆనందంగా ఉందని సెక్రటరీ అన్నారు. ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. వసంత పంచమి పర్వదినానికి సంబంధించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించామని పేర్కొన్నారు. రానున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు పటిష్ట ఏర్పాటు చేస్తామని వివరించారు. 200 కోట్ల రూపాయల నిధులతో, బాసర అభివృద్ధికై మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు వివరించారు. బాసర దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## ఐదు తప్పులు దాటితే లైసెన్స్ రద్దే

**సిగ్నల్ దాటినా, హెల్మెట్ లేకపోయినా శిక్ష తప్పదు**

**జనవరి 1 నుంచే అమల్లోకి కొత్త నిబంధన**

**రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఎంవీ చట్టంలో సరికొత్త మార్పులు**



**న్యూఢిల్లీ, మహా :** తరచూ ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే డ్రైవర్లు ఇక ఎంతమాత్రం శిక్ష నుంచి తప్పించుకోలేరు. చిన్న తప్పయినా ఏడాదిలో ఐదు సార్లు జరిగితే మూడు నెలలపాటు డ్రైవింగ్ లైసెన్స్ నిలిపివేస్తారు. ప్రాంతీయ రవాణా లేదా జిల్లా రవాణా అధికారికి సదరు డ్రైవర్ లైసెన్స్ రద్దు చేయడానికి లేదా నిలిపివేయడానికి కొత్తచట్టం ప్రకారం అధికారం ఉంటుంది. జనవరి 1 నుంచి నిశ్శబ్దంగా ఈ నిబంధన అమల్లోకి వచ్చేసింది. గతంలో శిక్షార్హమైన పెద్ద నేరాలకు మాత్రమే.. వాహన దొంగతనం, ప్రయాణికులపై దాడి, కిడ్నాప్, అధిక వేగం, ఓవర్ లోడ్, బహిరంగ ప్రదేశాల్లో వాహనాన్ని వదిలేయడం వంటి వాటికి మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు వంటి శిక్ష ఉండేది. తాజా చట్ట సవరణతో హెల్మెట్ లేకపోవడం, సీటు బెల్టు పెట్టుకోకపోవడం, రెడ్ లైట్‌ను పట్టించుకోకుండా కదలడం వంటి తప్పులకు కూడా లైసెన్స్ రద్దు చేయవచ్చు. కేంద్ర మోటారు వాహన నిబంధనలు రెండవ సవరణ, 2026 ప్రకారం టోల్ ఫీజు బకాయి ఉంటే ఆ వాహనం అమ్మకానికి, అంతర్రాష్ట్ర బదిలీకి ఎన్‌వోసీ కూడా జారీ చేయరు.

### ఫోన్ ట్యాపింగ్ జరిగిందనడానికి

## ఆధారాలన్నీ ఉన్నాయి

**విచారణ సందర్భంగా పోలీసులే నాకు ఆధారాలు, సాక్షాలు చూపారు**

**మంది కొంపలు ముంచిన కేటీఆర్ వ్యక్తిత్వ హననం గురించి మాట్లాడటమా?**

**రేవంత్ రెడ్డికి పౌరుషం లేదు... చేవ చచ్చిపోయింది**

**బీజేపీ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కుటుంబ అవినీతి, అరాచకాలపై చర్యలు తప్పవు**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**



**కరీంనగర్, మహా :** ఫోన్ ట్యాపింగ్ తోపాటు అనేక అవినీతి, అక్రమాలు, అరాచకాలకు పాల్పడినప్పటికీ కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసేందుకు కాంగ్రెస్ భయపడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పౌరుషం లేదని, చేతులు ముడుచుకుని కూర్చున్న అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. ఢిల్లీకి ముడుపులు కోసమే ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో సాగదీస్తున్నారని అన్నారు. విచారణ పేరుతో హడావుడి చేసినప్పుడల్లా ఫాంహౌజ్ నుండి ఏఐసీసీకి ముడుపులు వెళుతున్నాయని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందనడానికి అన్ని ఆధారాలు, సాక్షాలు పోలీసుల వద్ద ఉన్నాయని, తనను విచారణకు పిలిచిన సమయంలో ఆ ఆధారాలను, సాక్షాలను సైతం చూపించారని తెలిపారు. జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు తేలిందన్నారు. అయినా కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. శుక్రవారం కరీంనగర్ లో మీడియాతో మాట్లాడిన సంజయ్ ఫోన్ ట్యాపింగ్ పై సిట్ విచారణ టీవీ సీరియల్ ను మించి ఆది అంతం లేకుండా కొనసాగుతూనే ఉందన్నారు. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోతున్నారని, సిట్ అధికారులకు స్వేచ్ఛ ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వంలో కొందరు పెద్దలు ఆదేశాలకు అనుగుణంగానే విచారణ చేస్తున్నారని, నిజానికి సిట్ అధికారులు సమర్థులు, నిజాయితీపరులు. కానీ వాళ్లపై ప్రభుత్వం జులుం ప్రదర్శిస్తోందన్నారు. కేటీఆర్ ను ఎందుకు విచారణకు పిలిచారు? ఆయన ఫోన్ ట్యాపింగ్ చేయించినందుకు పిలిచారా? లేక ఆయన ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని చెప్పడానికి పిలిచారా? అని సంజయ్ అడిగారు. సిరిసిల్ల కేంద్రంగా వార్ రూంను ఏర్పాటు చేసి ఫోన్ ట్యాపింగ్ చేశారని నేను చాలా సార్లు చెప్పానని, యువరాజు కేటీఆర్ ఆడిందే ఆటగా ఫోన్ ట్యాపింగ్ చేయించి పాలనను కొనసాగించారన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా వేల కోట్ల లావాదేవీలు జరిగాయని, రియల్ ఎస్టేట్ బిల్డర్లు, వ్యాపారులను, సినీ నటులను బెదిరించి కోట్లు దండుకున్నారన్నారు. నా ఫోన్లను, ప్రస్తుత సీఎం, మంత్రుల ఫోన్లతోపాటు జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారన్నారు. కేసీఆర్ కుటుంబమే ఇదంతా చేసిందని, అసలు కారకులైన వాళ్లను సాక్షిగా పిలిచి విచారణ పేరుతో వాంగ్మూలం నమోదు చేయడమేంటి? అని అడిగారు. రెండేళ్ల విచారణలో సిట్ సాధించిందేమిటి? ఒక్క రాజకీయ నాయకుడినైనా అరెస్ట్ చేశారా? ఎన్ని ఆస్తులు జప్తు చేశారు? ఎంత మందిపై చర్యలు తీసుకున్నారు?... స్వయంగా కేసీఆర్ కూతురే తన ఫోన్ ట్యాప్ చేశారని చెప్పారు. మాజీమంత్రి హరీష్ రావు ఆ టైంలో ఏడాదిపాటు ఫోన్ కూడా వాడలేదు. ఇన్ని సాక్షాలు, ఆధారాలున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? కేసీఆర్ పాలనలో సామాన్యులు మొదలు భిక్షాటన చేసే వ్యక్తులు కూడా ఫోన్ ఉన్నా వాట్సప్ కాల్ లో తప్ప నార్మల్ కాల్ మాట్లాడలేని పరిస్థితి తీసుకొచ్చారన్నారు. నన్ను సిట్ విచారణకు పిలిచి 6 నెలలైంది. మావోయిస్టు జాబితాలో నా నెంబర్ ఉంచి ఫోన్ ట్యాప్ చేశారని పోలీసులే చెప్పారు. ఆధారాలు కూడా నాకు చూపించారన్నారు. ఇకనైనా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే అరెస్టుల పర్వం కొనసాగించాలన్నారు. అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందన్నారు.



## అవినీతి తిమింగలం

### జాయింట్ సబ్‌రిజిస్ట్రార్‌పై అక్రమ ఆస్తుల కేసు

**రూ.7.83 కోట్లకు మించి ఆస్తులు గుర్తింపు**

**కుషాయిగూడ, మహా :** రంగారెడ్డి జిల్లా జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ (ఎస్ఆర్ఓ -1)గా పనిచేసి ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న కందాడి మధుసూదన్‌రెడ్డిపై అక్రమ ఆస్తుల కేసు నమోదైంది. తనకు తెలిసిన ఆదాయ వనరులకు మించి భారీగా ఆస్తులు సంపాదించినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. దివంగత కె. బాల్‌రెడ్డి కుమారుడైన మధుసూదన్‌రెడ్డి (50) అవినీతి నిరోధక చట్టం-1988 (2018 సవరణ)లోని సెక్షన్ 13(1)(బి), 13(2) కింద శిక్షార్హమైన నేరానికి పాల్పడినట్లు కేసు నమోదు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన నివాసంతో పాటు బంధువులు, స్నేహితులు, బినామీలు, సహచరులకు చెందిన మొత్తం ఏడు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు విస్తృత సోదాలు నిర్వహించారు. సోదాల్లో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాప్రా, ఈసీఐఎల్ పరిధిలోని భవానీ నగర్ కాలనీలో 300 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించిన ట్రిప్లెక్స్ ఇండిపెండెంట్ భవనం, ఇబ్రహీంపట్నం చింతపల్లిగూడ గ్రామంలో ఓపెన్ ప్లాట్, పరిగి మండలం నస్కల్ గ్రామంలో 27 ఎకరాల వ్యవసాయ భూమి, మంగళ్‌పల్లి గ్రామంలో ఒక ఎకరం వాణిజ్య భూమిని గుర్తించారు. అలాగే పరిగి మండలం నస్కల్ గ్రామంలో స్విమ్మింగ్ పూల్ ఉన్న ఫామ్‌హౌస్ (రూ.1.24 కోట్ల విలువ), సుమారు రూ.9 లక్షల నగదు, 1.2 కిలోల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. మూడు విలాసవంతమైన కార్లు—ఇన్నోవా ఫార్చ్యూనర్, వోల్వో ఎక్స్‌సి 60బి5, వోక్స్‌వ్యాగన్ టైగన్ జీటీ ప్లస్—కూడా గుర్తించారు. ఇప్పటివరకు గుర్తించిన స్థిర, చర ఆస్తుల విలువ సుమారు రూ.7.83 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. ఇంకా ఆర్ఏఆర్కే స్పిరిట్స్ పేరుతో మద్యం వ్యాపారంలో పెట్టుబడులు పెట్టినట్లు, భార్య, పిల్లల పేర్లతో రెండు షెల్ కంపెనీలు ఏర్పాటు చేసినట్లు ఏసీబీ వెల్లడించింది. అదనపు ఆస్తులపై తనిఖీలు కొనసాగుతుండగా, కేసు దర్యాప్తు దశలో ఉందని అధికారులు తెలిపారు.

## 2027 గోదావరి పుష్కరాలు

### చంద్రబాబు సమీక్ష

**అమరావతి, మహా :** 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దేశ, విదేశాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు ఈ పుష్కరాలు జరగనున్నాయి. గోదావరి నది ప్రవహించే పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భక్తుల సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న 234 ఘాట్లతో పాటు కొత్తగా మరో 139 ఘాట్లను నిర్మించాలని నిర్ణయించారు. దీనితో మొత్తం 373 ఘాట్లను నదీ తీరం వెంబడి సుమారు 9918 మీటర్ల పొడవున అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## భారత్‌ది డెడ్ ఎకానమీ

### ప్రధాని మోదీదే బాధ్యత: రాహుల్ గాంధీ విమర్శలు



**మహా :** భారత ఆర్థిక వ్యవస్థ పరిస్థితి 'డెడ్ ఎకానమీ' అంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి వ్యాఖ్యానించారు. భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాలు విధించడం, దేశంలో వస్త్ర పరిశ్రమను రక్షించడానికి కేంద్రం చర్యలు తీసుకోకపోవడం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. భారత ఆర్థిక వ్యవస్థ దిగజారిపోవడానికి ప్రధాని మోదీదే పూర్తి బాధ్యత అని రాహుల్ గాంధీ విమర్శించారు. 'భారత ఉత్పత్తులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించడం వస్త్ర పరిశ్రమను దారుణంగా దెబ్బతీసింది. ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. ఉద్యోగాలు పోయాయి. ఆర్డర్లు తగ్గిపోయాయి. ఈ పరిస్థితుల వల్ల మన ఆర్థిక వ్యవస్థ 'డెడ్ ఎకానమీ'గా మారింది. 4.5 కోట్ల ఉద్యోగాలు, లక్షల వ్యాపారాలు సందిగ్ధంలో పడినా ప్రధాని మోదీ స్పందించడం లేదు. సుంకాల గురించి కనీసం మాట్లాడడం లేదు. మోదీజీ.. దీనికి పూర్తి బాధ్యత మీదే. దయచేసి దీని మీద దృష్టి పెట్టండి' అని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు



## నారా లోకేశ్ కు జూనియర్ ఎన్టీఆర్ విషెస్

**మహా :** టీడీపీ జనరల్ సెక్రటరీ, మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖుల నుంచి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ప్రదాని మోదీ, మెగాస్టార్ చిరంజీవి సహా అనేకమంది విషెస్ చెప్పారు. లోకేశ్ బావ, సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ కూడా బర్త్ డే విషెస్ తెలిపారు. ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. "పుట్టిన రోజు శుభాకాంక్షలు నారా లోకేశ్. ఈ ఏడాది మీకు మరో అద్భుతమైన సంవత్సరం కావాలని ఆకాంక్షిస్తున్నా" అని ట్వీట్ చేశారు. ఇది అభిమానులను ఆనందపరిచింది.

ANN తెలుగు
మహా పత్రిక 03
శనివారం, హైదరాబాద్ | 24-01-2026 | జిల్లా వార్తలు | DISTRICT NEWS | WWW.MAHAADAILY.COM



## అక్షరాస్యతతోనే సంపూర్ణ అభివృద్ధి

### సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

**ఆమనగల్లు, మహా :** అక్షరాస్యతతోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమని ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు పాపి శెట్టి రాము చెప్పారు.శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ లో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేద పండితులతో సరస్వతీ పూజ, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు వసంత పంచమి విశిష్టతను తెలియజేసే ప్రసంగాలు చేశారు. కాటన్ మిల్ జిఎం సాయి బాబు,విద్యా పీఠం వక్త బ్రహ్మాచారి, అధ్యక్షులు చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు దొంతు సత్యనారాయణ, కార్యదర్శి కె విశ్వేశ్వర్, బావండ్ల అంజయ్య ఉపాధ్యాయురాలు కవిత. భువనేశ్వరి. తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రంగారెడ్డి

### ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే రంగారెడ్డి శంకుస్థాపనలు చేశారు. శుక్రవారం రంగరెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్, మలిశెట్టిగూడా, శేరిగూడ గ్రామాల్లో సుమారు 2 కోట్ల 45 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాభివృద్ధిలో భాగంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు పనులకు ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగింది. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని దపదపాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మండలాలలోని గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, డ్రైనేజీ సిసి రోడ్లు నూతన భవనాలు అనేకం అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అనేక సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడుతుందని ప్రజా శ్రేయస్సు కోరే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలియజేశారు.



అధికారుల పనితీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే....

అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మున్సిపాలిటీలో సందర్శించిన ఎమ్మెల్యేకు మహిళలు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కాలనీలలో అభివృద్ధి నోచుకోలేదని, అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న ఉపయోగం లేకపోవడంతో, శుక్రవారం పలు కాలనీల మహిళలు, ఎమ్మెల్యేకు వివరించగా, అధికారులు నిర్లక్ష్యం వహించడం సరైనది కాదని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని, తమకు కావాల్సిన సహాయ సహకారాలు ఏమైనా తాను ముందుండి చేయడం జరుగుతుందని, ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, భూపతిగల్ల మహిపాల్, ఏఎంసీ డైరెక్టర్ రాజు, మల్లిక పాండు, మహేష్, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జెండా ఎగురడం ఖాయం:ఆచారి

**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు మున్సిపాలిటీలో ఈసారి కూడా బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి అన్నారు. శుక్రవారం ఆమనగల్లు మున్సిపాలిటీలో ఆచారి సమక్షంలో కల్వకుర్తి నియోజకవర్గం గౌడ సంఘం నాయకులు బీజేపీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. ఆమనగల్లు మున్సిపాలిటీలో మరోసారి కాషాయం జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేయాలన్నరు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, మాజీ చైర్మన్ రాంపాల్



నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ తల్లోజు విజయ్ కృష్ణ, శ్రీకాంత్ సింగ్, చెన్నకేశవులు, బిజెపి నాయకులు పద్మ ప్రశాంత్, పంచ మల్లయ్య, బుచ్చయ్య, ముక్కాల వెంకటయ్య, జానయ్య, గోవర్ధన్, విష్ణు చారి, వద్దే రాజు, ఎర్రవోలు రాజు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతను పాటించండి.. ప్రమాదాలను నివారించండి

### రోడ్డు ప్రమాదాలపై కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం...

**రాజేంద్రనగర్, మహా ;** తెలంగాణ రాష్ట్రంలో రహదారి భద్రత విషయం పెంపొందించే కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ జోన్ పరిధిలో అరైవ్ అలైవ్ 2026 క్యాంపెయిన్ 11వ రోజు శంషాబాద్ ట్రాఫిక్ సీఐ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఏసిపి నాగభూషణం సిబ్బందితో కలిసి రోడ్డు భద్రతపై గౌతమి కళాశాల విద్యార్థులకు శుక్రవారం ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం అవగాహన సదస్సు నిర్వహించారు. శంషాబాద్ లోని గౌతమి డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రతలపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. పండగల సమయంలో ట్రాఫిక్ నియమాల ప్రణాళికలతో ట్రాఫిక్ నియంత్రణకు వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే అనర్థాలను యువకులకు



వివరించారు. నేటి యువత ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రమేష్, ట్రాఫిక్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తండ్రి సంపాదించిన ఆస్తి కోసం వారసులు ఒకరిపై ఒకరు దాడులు

### తమపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**రాజేంద్రనగర్, మహా ;** శంషాబాద్ జోన్ పరిధిలోని బహదూర్ గుడా రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 84 లో రెండు ఎకరాల 36 గుంటలు భూమి తమ తండ్రి కమ్మదనం కిష్టయ్య గౌడ్ పేరు తో ఉంది. తమ తండ్రి పేరు పై ఉన్న పొలంలో పనిచేసుకుంటున్న తమపై తన అన్న కమ్మదనం సాయిలు గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి తనపై దాడి చేశారు.గోపాల్ గౌడ్ అనే తనను, తన కుమారుడుని కట్టెలతో రాళ్లతో దాడి చేశారు. తలకు తీవ్ర గాయాలయ్యాయి. తన అన్న కమ్మదనం సాయిలు గౌడ్, వరలక్ష్మి, జగదీశ్వర్ లను కఠినంగా శిక్షించాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చట్టపరమైన చర్యలు పోలీసులు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితుడు గోపాల్ గౌడ్ మీడియాను ఆశ్రయించాడు.

## జాగో బాగ్యనగర్ ... చలో బాలాపూర్..

### జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్...

**రాజేంద్రనగర్, మహా ;** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బిజెపి నాయకులు శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. సన్నాహాక సమావేశంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సౌత్ జోన్, జిల్లా బీజేపీ ప్రధానకార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరం అక్రమ చొరబాటుదారుల కారణంగా భవిష్యత్ లో తీవ్రమైన భద్రతా సవాళ్లను ఎదుర్కొంటోంది. బంగ్లాదేశీ, రోహింగ్యాలు అక్రమ వలసదారులు నగరంలో ప్రవేశించి స్థిరపడడం వల్ల జనాభా సమతుల్యత, సామాజిక శాంతి, జాతీయ భద్రతపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. అక్రమంగా ఆధార్, ఓటర్ కార్డులు సంపాదించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. రక్షణ రంగానికి సంబంధించిన డీఆర్‌డీఎల్, ఆర్‌సీఐ వంటి కీలక సంస్థల చుట్టుపక్కల అక్రమ కాలనీలు విస్తరిస్తుండటం దేశ భద్రతకు ప్రమాదకరమైందని అయిన హెచ్చరించారు. యువత మత్తుపదార్థాలకు అలవాటు పడేలా చేసే భారతదేశ యువతను చెడు మార్గాల వైపు వెళ్లేటట్టు ప్రయత్నిస్తున్నారు. సామాజిక



ఉద్రిక్తతలకు దారితీసే చర్యలపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలన్నారు. సమాజంలో ఐక్యత అవసరము, ప్రజలు శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచాల్సిన అవసరం ఉందన్నారు. ధర్మ రక్షణ సభ'కు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఆందోళన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోబీజేపీ సీనియరు నాయకులు జోగిరవి, బొమ్మరాజు, నరసింహ, వెంకటరమణ గుప్తా,సంతోష్ గౌడ్, మోహన్ రెడ్డి, నర్సిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, లక్ష్మి,రామారావు, చెంద్రాశేఖర్, శ్రవణ్ కుమార్ , కిరణ్ ,రామకృష్ణ, అంజనేయులు , ప్రభాకర్, పృథ్వీరాజ్, కిరణ్ సాగర్, రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో ప్రయాణికుని వద్ద బుల్లెట్ స్వాధీనం...

### కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుల్లెట్ కలకలం రేపింది. శంషాబాద్ ఎయిర్పోర్ట్ అవుట్ పోస్ట్ సిఐ తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ కు చెందిన నాథూరామ్ రోడ్డు మార్గం ద్వారా తిరుపతి వెళ్లి దర్శనం పూర్తి చేసుకుని తిరుగు ప్రయాణంలో విమానం ద్వారా వెళ్లే ప్రయత్నంలో భాగంగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నాడు. ఈక్రమంలో ఏర్పోర్ట్ అధికారులు నాథూరామ్ లగేజ్ ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా అందులో బుల్లెట్ లభ్యమయింది. సిఐఎస్ఎఫ్ అధికారులు అతనిని అదుపులోకి తీసుకొని ఏర్పోర్ట్ అవుట్ పోస్ట్ పోలీసులకు అప్పగించారు. నాథూరంకు లైసెన్స్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. లగేజీ ఉన్న దుస్తుల్లో పొరపాటున బుల్లెట్ వచ్చిందని ప్రయాణికుడు తెలపడంతో. ఈ మేరకు నాథూరామ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అవుట్ పోస్ట్ సిఐ కనకయ్య తెలిపారు.



## యాచారంలో ఘనంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు

- హెల్మెట్ ధరించి బైక్ నడిపిన ఎమ్మెల్యే
- ప్రతి ఒక్క పౌరుడు రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఇబ్రహీంపట్నం ఏసిపి డివిజన్, యాచారం పోలీస్ స్టేషన్ పరిధి మండల కేంద్రంలో ఏసీబీ కేపీ రాజు సమక్షంలో, యాచారం సిఐ నందీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాలకు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, యాచారం మండల కేంద్రంలోని కోఆపరేటివ్ బ్యాంకు నుంచి బస్టాండ్ వరకు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాన్ని నడిపి, ఈ యొక్క రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్క పౌరుడు రోడ్డు భద్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో తప్పనిసరి తలకు హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించిన సమయంలో ప్రమాదం జరిగిన 90 శాతం వరకు ప్రాణాపాయ ప్రమాదం నుంచి కాపాడుకునే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. హెల్మెట్ ధరించకుండా ప్రమాదం బారిన పడి ప్రాణాలు కోల్పోయిన వారందరూ వాళ్ళ కుటుంబాలకు తీరని శోభను మిగిల్చడం జరుగుతుందని ఓ కుటుంబంలో ఇంటి పెద్దను కోల్పోతే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే అవకాశం ఉంటుంది, కావున ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించి, తమను తమ కుటుంబాన్ని సురక్షితంగా కాపాడుకొని సంతోషంగా ఉండాలని వాహనదారులను ఎమ్మెల్యే కోరారు. ఈ యొక్క రోడ్డు భద్రతా కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నిర్వహించి ప్రజలకు వివరించాలని పోలీసు వారిని సూచించారు. ఎసిపి కేపీ రాజు మాట్లాడుతూ... వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరి హెల్మెట్ ధరించి నడపాలని ఆయన హెచ్చరించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను తప్పనిసరి పాటించాలని, ప్రమాదాల బారిన పడకుండా, హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకొని కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని అలాగే పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.



## రేడియల్ రోడ్డుతో తమ గ్రామం అంధకారం అవుతుంది

### గ్రామస్తులు ఎమ్మార్వోకి వినతులు

**రాజేంద్రనగర్, మహా ;** రేడియల్ రోడ్డుతో తమ గ్రామము అంధకారం అవుతుందని ఎమ్మార్వో రవీందర్ దత్ కి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. కొత్వాల్ గూడ నుండి లగచర్ల వరకు రేడియల్ రోడ్డు2 గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు శంషాబాద్ మండలం రామాంజా పూర్ గ్రామంలోని ఇండ్లకు ఆనుకొని రేడియోల్ రోడ్డు రావడం జరిగింది. ఈ రోడ్డు గ్రామం పక్కనుంచి వెళ్లడం వల్ల రామాంజపూర్ గ్రామం అంతకారమవుతుంది. తమ గ్రామానికి తీవ్ర నష్టం జరుగుతుంది. ప్రభుత్వంలోఉన్న పెద్దమనిషి అల్లుని పొలం ఉండడంతో రేడియల్ రోడ్డును మార్చారు. కావున గ్రామ ప్రజలను గ్రామాన్ని దృష్టిలో ఉంచుకొని రామాంజపూర్ గ్రామం నుంచి 200 మీటర్లు ఉత్తరం వైపు రోడ్డును జరపగలరని ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేస్తున్నామని మల్కారం సొసైటీ చైర్మన్ ప్రభువు సాగర్, గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్, తదితరులు వినతి పత్రం శుక్రవారం అందజేశారు.

## అభివృద్ధి పనులు త్వరగతిన పూర్తి చేయాలి



### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మహా :** జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం చెన్నూర్ మండలం కిష్టంపేటలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్టం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అభివృద్ధి పనులు చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని వెల్లడించారు. ఈ క్రమంలో డిగ్రీ కళాశాలలో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మితమవుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు, అభివృద్ధి పనులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే కోటపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు సకల వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. 10వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భవనంలోకి శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం..

**రాజేంద్రనగర్, మహా ;** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలను అద్దె భవనాల నుండి ప్రభుత్వ సొంత భవనాల్లోకి తరలించే ప్రక్రియలో భాగంగా, శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చారు. శంషాబాద్‌లోని ఎయిర్పోర్ట్ కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాల్‌లోకి ఈ నూతన కార్యాలయాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ తో కలిసి శుక్రవారం నూతన సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వ నిధులను ఆదా చేసేందుకు కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మారుస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి, రిజిస్ట్రేషన్ సేవల కోసం నూతన కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు సబ్ రిజిస్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలి

### మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మహా :** 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇస్తున్న శిక్షణను అధికారులకు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో ప్రత్యేక ఎన్నికల అధికారి శంకర్ తో కలిసి ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియ నామినేషన్ దశ నుండి ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, రిటర్నింగ్ అధికారుల హ్యాండ్‌బుక్ ప్రకారం పారదర్శకంగా, నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని తెలిపారు. శిక్షణలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పరిపాలనా వ్యవస్థ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ సిబ్బంది నియామకం, విధులు, ఎన్నికల సామగ్రి లభ్యత, పంపిణీ, ఎన్నికల నోటిఫికేషన్ జారీ, ఓటరు జాబితా ప్రదర్శన, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ, ఎన్నికల గుర్తుల కేటాయింపు, ప్రచార కాల పరిమితులు, పోలింగ్ ఏర్పాట్లు, పోలింగ్ రోజు విధులు, బ్యాలెట్ బాక్సుల మూసివేత, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన, ఎన్నికల ఖర్చుల పరిశీలనపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ ప్రక్రియలో పోస్టల్ బ్యాలెట్లు, ఫారం-ఎ, ఫారం-బి, కుల ధృవీకరణ పత్రాలు, డిపాజిట్ రాయితీలు, అభ్యర్థులు సమర్పించవలసిన ఒరిజినల్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని, నామినేషన్‌కు సంబంధించిన లోపాలు, తిరస్కరణలుఎన్నికల నిబంధనల ప్రకారం స్పష్టంగా చేపట్టాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ కోసం సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించాలని, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం పాటిస్తూ చెక్‌లిస్ట్‌ను తప్పనిసరిగా అనుసరించాలని అధికారులకు ఆదేశించారు.

## వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించిన సరస్వతి శిశుమందిర్ పాఠశాల నిర్వాహకులు

**రాజేంద్రనగర్, మహా ;** శంషాబాద్ లోని సరస్వతి శిశు మందిర్, బండ్లగూడ జాగీరు సరస్వతి విద్యాపీఠంలో సామూహికంగా 500 మంది కి పైగా చిన్నారులకు వేద పండితుల ఆశీర్వచనాలతో అక్షరబ్యాసం కార్యక్రమాని సరస్వతి శిశు మందిర్ నిర్వాహకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలతో పాటు కుటుంబ సమేతంగా పాల్గొనడమం అందరిని విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పురోహితులు విష్ణు కాంత్ మిశ్రా, సమితి అధ్యక్షులు హనుమంతురావు, ఉపాధ్యక్షులు ప్రబంధకారిణి, చెన్నయ్య, దూడల శ్యాం కుమార్, పాండురంగ చారి, ప్రధానోపాధ్యాయురాలు సౌభాగ్యవతి, నిర్వాహకులు అన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్వర్ణలతా రెడ్డి, మధుకర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, పరమానంద బన్సల్, ఆచార్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## నక్కలపల్లి గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**మొయినాబాద్ మహా:** మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మంగళరం యాదయ్య, ఉపసర్పంచ్ గౌండ్ల నిరంజన్ గౌడ్ ల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలను గ్రామంలో ఘనంగా నిర్వహించారు. నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాకు రక్తం ఇవ్వండి మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అనే నినాదంతో యువతను దేశభక్తి వైపు నడిపించిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు.ఆయన జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని, యువత ఆయన అడుగుజాడలో



నడవాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జీవన్ కుమార్, రవీందర్, నాయకులు నీలకంఠం, గౌరీ రవి, చాకలి మల్లేష్, గౌరీ శ్రీకాంత్, లక్ష్మణ్, మధు, అర్జున్, నవీన్, శ్రీకాంత్, ప్రశాంత్, విక్రమ్, శివ, మిట్టు, రాజు, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జలసంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు

**రాజేంద్రనగర్, మహా ;** శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ప్రజలందరూ భూగర్భ జలాల స్థాయి పెంపొందించడానికి వర్షపు నీరు సక్రమంగా సేకరించుటకు రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ అత్యంత అవసరంగా ప్రభుత్వం భావిస్తుంది. దాంతో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ప్రతి గృహ యజమాని, అపార్ట్మెంట్ అసోసియేషన్లో, వాణిజ్య సంస్థల యజమానులు, తమ ప్రాంగణంలో తక్షణమే రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిర్మాణాలు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించడమైనది. రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పిట్సు ఏర్పాటు జరపని గృహాలకు ఇంటి నంబర్లు మంజూరు చేయబడదని




తెలియజేయడమైనది. జల సంరక్షణ ప్రతి పౌరుని బాధ్యత. వర్షపు నీటిని వృధా కాకుండా నిలువచేసి భావితరాలకు నీటి లభ్యతను అందజేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు శుక్రవారం తెలిపారు.

# కగార్‌లో తొలి మిస్సింగ్!!

**కుల్హాడి ఘాట్ కొండల మధ్య సెప్టెంబర్ 11 నాడు పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆమె తన సహచరుడితో పాటు చుట్టివేతకు గురైంది. ఆ భీకర కాల్పులలో కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ మోడెం బాలకృష్ణ (మనోజ్) తో పాటు ప్రతిఘటనలో నేలకొరిగిన పదిమందిలో కామ్రేడ్ పాండు (ప్రమోద్) వున్నాడు. ఆ కాల్పుల మధ్య గాయపడిన కౌసల్య (శారద) తప్పకుంది. ఆ సందర్భంగా తప్పకున్న వారికి అదే ఆమె చివరి వీడ్కోలుగా మిగిలింది. వారు కన్నీటి జ్ఞాపకంగా అందిస్తున్న సమాచారమే ఇది. ఆమె కోసం మేమెంతగానో వెతికాం. కానీ ఆమె ఆచూకీ లేదు. ఆ అడవులలో, ఆ కొండల మధ్య ఆ ప్రాంతానికే ఎంత పదేళ్లుగా తనను అంకితం చేసుకున్న కామ్రేడ్ శాశ్వత చిరునామగా ఆ పోరాటాల గడ్డ మిగిలిపోతుంది. అక్కడ సంచరించే ప్రతి ఒక్కరికి ఇక్కడే నేనున్నానంటూ శారద వారిని పలకరిస్తుంది, వారిని అలరిస్తుంది, ఓదారుస్తుంది, చెంత చేరుస్తుంది, చింత తీరుస్తుంది.**



కొత్తకొండ నుండి కంధమాల్ వరకు సాగిన అడుగుల సవ్వడి కామ్రేడ్ కౌసల్య ఐదు పదులు దాటిన కామ్రేడ్ కౌసల్య (జూరీ కోవాసీ)అమరత్వం ఆమె గురించి తెలిసిన వారికి దండకారణ్యం, ఒడిశా విప్లవోద్యమ చరిత్ర పుటలలో తీరని వ్యధగా మిగిలి ఒక మిస్సింగ్ కేసుగా నమోదు కానుందా! అదే జరిగితే గత రెండేళ్లుగా అపూర్వ స్థాయిలో కొనసాగుతున్న చుట్టుముట్టి మట్టు పెట్టే దాడుల మధ్య ఇది ఒక తొలి మిస్సింగ్ కేసుగా నమోదు కానుంది. కామ్రేడ్ కౌసల్య తన యవ్వనంలోనే విప్లవోద్యమంలోకి అడుగిడింది. గడచురోలీ జిల్లాలో కామ్రేడ్ రాధక్క మొదటి తరానికి చెందిన విప్లవకారిణి అయితే కౌశల్య రెండవ తరం అనుకోవచ్చు. ఆమె గడ్చిరోలి జిల్లా ఏటపల్లి తాలూకా కొత్తకొండ గ్రామంలో కోవాసి ఆదివాసీ గోత్రం వారి ఇంట పుట్టిన ముద్దుబిడ్డ. ఆమె తన తోటి యువతులతో కలిసి మహిళా సంఘ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేది. ఆ యువతులందరినీ ఆశ్చర్యపరుస్తూ సాయుధమైంది. అందుకు ఆమెను కొత్తకొండ గ్రామం ఎంతగానో మోటివేట్ చేసిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. గడచురోలీ జిల్లా ఉద్యమ చరిత్రలో ఆ ఊరు ఒక సమశీల పోరాట గ్రామముగా తన పేరును నిలుపుకున్నది.

అలాంటి గ్రామం నుంచి సాయుధమైన కౌసల్య కొంతకాలం గడచురోలీ డివిజన్ కసంసూర్ ప్రాంతంలో పనిచేసి పార్టీ అవసరాల రీత్యా మాడ్ భూమికి తరలివెళ్ళింది. మాడ్ కొండలలోని ప్రజలతో మమేకం కావడానికి ఆమె అనేక విధాలుగా ప్రయత్నించి కొద్ది సంవత్సరాలలోనే ఒక కమాండర్ గా అక్కడి ప్రజలలో తన పేరును నిలుపుకుంది. మాడ్ కొండలలోని కుతుల్, కోహ్కమెట్ట, నెల్నార్ మున్నగు ప్రాంతాల ప్రజలకు ఆమె కౌసల్య దీదీగా సుపరిచితం. ఆమె ఊళ్లోకి వెళ్లిందంటే ముఖ్యంగా మహిళలు ఎంతో ప్రేమగా అందించే కోహలా(తృణ ధాన్యాలు), కూహ్కూ(పుట్ట గొడుగులు), కర్కూ(వెదురు మొలకలు), హీంధిపుడి (ఈత గడ్డి మొదట్లో తవ్వి తీస్తారు) అవి ఏవైనా దొప్పల్లో వారు తెచ్చిస్తే నవ్వుతూ తీసుకొని వాటితో కడుపు నింపే కౌసల్య దీదీ శవమైనా దక్కకుండా మాయం కావడం మాయని విషాదం. ఆమె మాడ్ ప్రాంతంలో ఉన్నప్పుడే తనకు బాధ్యుడిగా ఉన్న కామ్రేడ్ పాండన్నతో వివాహం జరిగింది. వారిద్దరి జంట దండకారణ్య జంటలలో ఒక ఆదర్శప్రాయమైన జంటగా పేరు తెచ్చుకుంది.

హైదరాబాదులో పుట్టి అక్కడి ఉద్యమంలో భాగమై పార్టీ పిలుపుమేరకు సాయుధమై బస్తరు భూమికి తరలివచ్చిన కామ్రేడ్ పాండు మాడ్ లో దాదాపు రెండు దశాబ్దాల కాలం పనిచేసి 2011లో పార్టీ అవసరాల రీత్యా రాష్ట్ర స్థాయి నాయకుడిగా చత్తీస్గఢ్ ఒడిశా సరిహద్దు ప్రాంతానికి తరలివెళ్లి అక్కడి బీబీఎం (బర్గఢ్, బొలంగీర్, మహాసముంద్) డివిజన్ లో కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాడు. 2017 లో ఉద్యమ అవసరాల రీత్యా తూర్పు ఒడిశాలోని కంధమాల్ డివిజన్ వెళ్ళాడు. మాడ్ కొండలలో కమాండర్ గా పనిచేస్తున్న కామ్రేడ్ కౌసల్య తన సహచరుడితో పాటు తాను వెళ్లాలని కాకుండా, అవసరాల రీత్యా వెళ్లడం సరిగా ఉంటుందని భావించి మాడ్ లోనే ఉండిపోయింది. ఆ తర్వాత పార్టీ ఆలోచించి కామ్రేడ్ కౌశల్యను ఒడిశా ఛత్తీస్గడ్ ప్రాంతానికి 2016 లో పంపింది. ఆమె మొదట పశ్చిమ ఒడిశా ఛత్తీస్గఢ్ ప్రాంతంలో పనిచేసినప్పటికీ తర్వాతి క్రమంలో తూర్పు ఒడిశా ప్రాంతంలోని కంధమాల్ కు తరలి వెళ్ళింది. ఆమెను అక్కడి పార్టీ డివిజన్ స్థాయి నాయకత్వంగా ప్రమోట్ చేసింది. ఆ రకంగా కామ్రేడ్ కౌసల్య ఊళ్లో మహిళా సంఘంలో సమరశీల కార్యకర్తగా పనిచేసి అంచెలంచెలుగా ఎదిగి విప్లవోద్యమంలో డివిజన్ స్థాయి నాయకత్వంగా ఎదిగి వచ్చింది.

ఆమె బడికి వెళ్లి నాలుగు గోడల మధ్య పలకా బలపం పట్టుకొని చదువుకోలేదు. కానీ విశాల అడవుల మధ్య విస్తారమైన ప్రాంతంలో నివసించే ప్రజలను, సమాజాన్ని చదివింది. ఆమె అక్షరాలను దిద్దుకోలేదు, కానీ వాటి అవసరాన్ని గుర్తించి అక్షర పోరు సాగించి పార్టీ సాహిత్యాన్ని అధ్యయనం చేసింది. ఆమె తన స్థాయిలో ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకుంది. ఆమె ప్రజల సమస్యలను పరిష్కరించడం నేర్చుకుంది. తుదివరకు తన జీవిత సహచరుడితో పాటు ఉద్యమమే ఊపిరిగా జీవించిన కామ్రేడ్ కౌసల్య ఒడిశా ప్రాంతంలో శారదగా గుర్తింపు పొందింది.

### కగార్‌లో తొలి మిస్సింగ్!

కుల్హాడి ఘాట్ కొండల మధ్య సెప్టెంబర్ 11 నాడు పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆమె తన సహచరుడితో పాటు చుట్టివేతకు గురైంది. ఆ భీకర కాల్పులలో కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ మోడెం బాలకృష్ణ (మనోజ్) తో పాటు ప్రతిఘటనలో నేలకొరిగిన పదిమందిలో కామ్రేడ్ పాండు (ప్రమోద్) వున్నాడు. ఆ కాల్పుల మధ్య గాయపడిన కౌసల్య (శారద) తప్పుకుంది. ఆ సందర్భంగా తప్పుకున్న వారికి అదే ఆమె చివరి వీడ్కోలుగా మిగిలింది. వారు కన్నీటి జ్ఞాపకంగా అందిస్తున్న సమాచారమే ఇది. ఆమె కోసం మేమెంతగానో వెతికాం. కానీ ఆమె ఆచూకీ లేదు. ఆ అడవులలో, ఆ కొండల మధ్య ఆ ప్రాంతానికే ఎంత పదేళ్లుగా తనను అంకితం చేసుకున్న కామ్రేడ్ శాశ్వత చిరునామగా ఆ పోరాటాల గడ్డ మిగిలిపోతుంది. అక్కడ సంచరించే ప్రతి ఒక్కరికి ఇక్కడే నేనున్నానంటూ శారద వారిని పలకరిస్తుంది, వారిని అలరిస్తుంది, ఓదారుస్తుంది, చెంత చేరుస్తుంది, చింత తీరుస్తుంది.

పరిస్థితులు ఎంతగానో మారిపోతున్నాయి. అనేకమంది సహచరులు నేలకొరిగిపోతున్నారు. ప్రజా పునాది పూర్తిగా కనుమరుగైపోతున్న విషమ పరిస్థితులలో మనం సాయుధంగా నిలబడలేము, మనం మరో రూపంలో ప్రజల మధ్యకు చేరుకోవాలి, ప్రజల మధ్య జీవించాలి అంటూ సాయుధంగా ఇటీవలే బయటకు వచ్చిన కొద్దిమంది అక్కడి కామ్రేడ్స్ కామ్రేడ్స్ కౌసల్య దీదీని తలచుకుంటూ, ఆమె జీవించి ఉంటే మాతోనే వచ్చేదని వారు ఎంతో విశ్వాసంతో బలంగా వ్యక్తపరుస్తున్నారు. కానీ శారద ఇక భౌతికంగా లేదు. ఆమె పార్థివదేహం దక్కలేదు. ఆమే విగతజీవిగా కొత్తకొండకు చేరుకోలేదు. ఆమె ఆ ఛత్తీస్గఢ్ అడవులకు, ఒడిశా కొండలకే శాశ్వతంగా అంకితం అయిపోయింది.

ఔను ఆమె ఇక లేదు. ఆమె సహచరుడు పాండూ లేడు. ఆమె 2024 ప్రారంభం నుండి 2025 సెప్టెంబర్ 11 వరకు ఆ అడవులలో భయంకరమైన చుట్టుముట్టి మట్టు పెట్టే దాడుల మధ్య తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంది. ఆమె గతంలో ఎంత ఆరోగ్యంగా ఉన్నప్పటికీ వయసు పెరగడంతో అనేక సమస్యలు ఆమెను వెంటాడాయి. దాడుల మధ్య తనకు అవసరమైన సహాయం చేయడానికి కనీసంగా సహకరించే వారు కరువైనప్పుడు తన సహచరుడితో కలిసి బాధలు, కన్నీళ్లు, కడగండ్లు పరస్పరం పంచుకునేవారు. స్థానికంగా కొత్త శక్తులు ఉద్యమం వైపు రాకపోవటమే కాకుండా దండకారణ్యం నుండి ఎవరూ కొత్తగా చేరని పరిస్థితుల్లో వారు అనేక సమస్యల్ని ద్రుఢంగా ఎదుర్కొన్నారు. విధిలేని పరిస్థితుల్లో ఆమె తిరిగి మాడ్ కొండలలోకి రావాలని, తొలి దాచుకోవాలనీ ఎంతగానో ఆరాటపడింది. కానీ అన్ని దారులు మూసుకున్నాయి. ప్రయాణం ప్రమాదాలతో నిండిపోయింది. మాడ్ కొండల్లోకి చేరినా, అక్కడా అంతకు మించిన దాడులలో తల్లడిల్లితూ పెద్ద ఎత్తున నష్టాలు కొనసాగుతున్నాయి. ఇలాంటి పరిస్థితిలలో తాను మాడ్ కు చేరుకోలేనని ఆమెకు అర్థమైంది. తన జీవన సహచరుడు కూడా చికిత్స కోసం ఎంతకానో ఆరాటపడుతూ చేస్తున్న ప్రతి ప్రయత్నం విఫలమవుతుంటే సరిగా నడవలేక పోతూ రెండు కర్రలతో గెరిల్లా పెరుగు పందెంలో జీవితాన్ని కొనసాగిస్తూ తన జీవన, ఉద్యమ సహచరితో పాటు తాను జీవించాడు. చివరికి వారిరువురూ ఒకే చోట, ఒకే సమయంలో వారు నమ్ముకున్న లక్ష్యానికి అంకితం అయిపోయారు. వారి జీవితాల నుండి మనం గుణపాఠాలను తీసుకుందాం. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి వారి అనుపమాన త్యాగాల నుండి మనం నూతన శక్తియుక్తులు సంతరించుకుందాం. నూతన శక్తితో ముందుకు సాగుదాం.

**- అన్వేషి**

---

## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp:
74369 39999

---

# మట్టిలో తొక్కినా.. నింగికి ఎగిసిపడతా...

## అన్న మాయా ఏంజెలో స్ఫూర్తిమంత్రం

"చరిత్ర పుటల్లో నా గురించి మీరు చేదు నిజాలు రాయవచ్చు.. నన్ను మట్టిలో తొక్కేయాలని చూడొచ్చు.. కానీ గుర్తుంచుకోండి, ఆ మట్టి నుంచి ధూళిలా నేను మళ్లీ పైకె లేస్తాను" ఇవి కేవలం ఒక కవితలోని పంక్తులు కావు, ప్రపంచవ్యాప్తంగా అణచివేతకు గురవుతున్న ప్రతి గుండె వినిపించే ధిక్కార స్వరం. ప్రముఖ ఆఫ్రికన్‌అమెరికన్ కవయిత్రి, పౌర హక్కుల కార్యకర్త మాయా ఏంజెలో రాసిన ఐకానిక్ కవిత 'స్టిల్ ఐ రైజ్' (Still I Rise) లోని ఈ మాటలు నేటికీ ఎంతో మందికి స్ఫూర్తినిస్తున్నాయి.



### నిజంపై దాడిని ఎదిరించిన గొంతుక

1978లో ప్రచురితమైన 'అండ్ స్టిల్ ఐ రైజ్' అనే కవితా సంకలనంలో ఈ పంక్తులు మొదటిసారి వెలుగు చూశాయి. ఆ సమయంలో నల్లజాతి కళాకారుల గొంతుకలు సాహిత్యంలోనూ, సమాజంలోనూ బలపడుతున్నాయి. మాయా ఏంజెలో తన వ్యక్తిగత జీవితంలోని ఆటంకాలను మాత్రమే కాకుండా, అణగారిన వర్గాల ఉమ్మడి పోరాటాన్ని ఈ కవితలో ప్రతిబింబించారు. "చరిత్రలో ఎవరైనా ఒక వ్యక్తి లేదా ఒక జాతి గుర్తింపును వక్రీకరించవచ్చు, వారి వారసత్వాన్ని అబద్ధాలతో నింపవచ్చు. కానీ అసలు సత్యాన్ని ఎవరూ దాచలేరు" అని ఏంజెలో తన రచన ద్వారా చాటి చెప్పారు. 'మట్టిలో తొక్కేయడం' అనే పదబంధం ఒక మనిషిని మానసికంగా, సామాజికంగా క్రుంగదీయడాన్ని సూచిస్తుంది. అయితే, నేల మీద పడిన ధూళి ఏ విధంగానైతే గాలికి మళ్లీ పైకి లేస్తుందో, అలాగే ఆత్మవిశ్వాసం ఉన్న మనిషి కూడా అడ్డంకులను దాటుకుని పైకి ఎదుగుతారని ఆమె నిరూపించారు.

### నేటి కాలంలోనూ ఈ మాటలు ఎందుకు ముఖ్యం?

దశాబ్దాలు గడిచినా, మాయా ఏంజెలో మాటలు నేటికీ ఎంతో సందర్భోచితంగా కనిపిస్తున్నాయి. దీనికి కారణాలు లేకపోలేదు.

### వ్యవస్థీకృత వివక్షపై పోరాటం:

జాతి వివక్ష, లింగ వివక్ష లేదా సామాజిక అసమానతలు నేటికీ వేర్వేరు రూపాల్లో కొనసాగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నవారికి ఈ కవిత ఒక ధైర్యాన్ని ఇస్తుంది.

### తప్పుడు సమాచారం:

సోషల్ మీడియా యుగంలో ఒకరి వ్యక్తిత్వాన్ని దెబ్బ తీయడం లేదా అబద్ధాలను ప్రచారం చేయడం సులభమైపోయింది. "చరిత్రను వక్రీకరించినా నా సత్తా చాటుకుంటా" అన్న ఏంజెలో మాటలు సత్యం వైపు నిలబడే వారికి అండగా నిలుస్తాయి.

### ఆత్మవిశ్వాసం:

వ్యక్తిగత వైఫల్యాలు లేదా సమాజం నుంచి ఎదురయ్యే విమర్శల వల్ల కుంగిపోయేవారికి, ఎదురుదెబ్బలే ఎదుగుదలకు సోపానాలని ఈ మాటలు గుర్తుచేస్తాయి.

### తిరుగులేని చైతన్యం

"మనం ఎదుర్కొనే సవాళ్లు మనల్ని అణచివేయడానికి కావు, మనలోని శక్తిని బయటకు తీయడానికి" అనే లోతైన సందేశం ఈ కవితలో కనిపిస్తుంది. సమాజం మనల్ని ఎలా చూస్తోంది అనే దానికంటే, మనల్ని మనం ఎలా చూసుకుంటున్నాం అనేదే ముఖ్యమని మాయా ఏంజెలో నమ్మారు. అబద్ధాల మబ్బులు సూర్యుడిని కప్పి ఉంచలేవు, అలాగే అణచివేత అనేది ఒక మనిషిలోని ఆత్మగౌరవాన్ని శాశ్వతంగా తొక్కిపెట్టలేదు. ధూళిలా పైకి లేవడం అంటే కేవలం బ్రతకడం కాదు, గర్వంగా జీవించడం. ఆ ధైర్యమే మాయా ఏంజెలో మనకు అందించిన గొప్ప వారసత్వం.

---



# ఆనందం అనేది ఒక అంతుచిక్కని రహస్యం..

## ఎక్కడ దొరుకుతుంది మరి?

## రస్కిన్ బాండ్ మాట

కొండల మధ్య ప్రశాంతమైన జీవితం, ప్రకృతి ఒడిలోని అందాలను తన రచనలతో మన కళ్లకు కట్టినట్లు చూపించే మన ప్రియతమ రచయిత రస్కిన్ బాండ్. ఆయన రాసే ప్రతి అక్షరం ఒక అనుభూతి, ఒక జీవన సత్యం. సాధారణ మనుషుల రోజువారీ జీవితాల్లోని చిన్న చిన్న సంతోషాలను పట్టుకోవడంలో ఆయనకు సాటి ఎవరూ లేరు. 2015లో ఆయన రాసిన 'ఎ బుక్ ఆఫ్ సింపుల్ లివింగ్: బ్రీఫ్ నోట్స్ ఫ్రమ్ ది హిల్స్' అనే పుస్తకంలో ఆనందం గురించి ఒక మర్మమైన వాక్యాన్ని రాశారు.

**"ఆనందం అనేది ఒక అంతుచిక్కని రహస్యం. అది మరీ తక్కువకి, మరీ ఎక్కువకి మధ్య ఎక్కడో దొరుకుతుంది."**

**ఈ మాట వెనుక ఉన్న ఆంతర్యమేమిటి?**

ఆనందం అనేది కుప్పలు తెప్పలుగా ఉన్న సంపదలో ఉండదు, అలాగని ఏమీ లేని పేదరికంలోనూ ఉండదు. అది 'సమతుల్యత' (Moderation) లో మాత్రమే లభిస్తుంది. అతిగా ఉండటం వల్ల మనం ఆ వస్తువు లేదా అనుభూతి పట్ల ఆకర్షణను కోల్పోతాం. అదే సమయంలో మరీ తక్కువగా ఉండటం వల్ల ఒక రకమైన వెలితి మిగిలిపోతుంది. అందుకే, మనకు ఉన్న దానితో సంతృప్తి చెందుతూ, జీవితంలోని చిన్న చిన్న అద్భుతాలను ఆస్వాదించడమే అసలైన సంతోషమని బాండ్ తన గంభీరమైన శైలిలో మనకు గుర్తుచేశారు. కృతజ్ఞతతో ఉండటం, ప్రస్తుత క్షణంలో జీవించడం ద్వారానే మనం ఈ స్థితిని పొందగలమని ఆయన వివరిస్తారు.

**నేటి కాలానికి ఇది ఎందుకు ముఖ్యం?**

నేటి ప్రపంచం అంతా పోటీ మయం. పరుగులు తీయడం, వస్తువులను పోగేసుకోవడం, విలాసవంతమైన జీవితం కోసం ప్రాకులాడటం.. ఇదే జీవితం అనుకుంటున్న తరుణంలో బాండ్ మాటలు మనల్ని ఒక్కసారి ఆగి ఆలోచింపజేస్తాయి. పని ఒత్తిడిలోనూ, విలాసాల వేటలోనూ మనం నిజమైన ఆనందాన్ని ఇచ్చే చిన్న చిన్న క్షణాలను (ఉదాహరణకు ప్రకృతిని చూడటం, ఆత్మీయులతో గడపడం) కోల్పోతున్నాం. అందుకే, ఉన్నదానిని ప్రేమిస్తూ, అతికి పోకుండా ఉండటమే నేటి అవసరం.

**రస్కిన్ బాండ్ గురించి..**

బ్రిటిష్ మూలాలున్న భారతీయ రచయిత రస్కిన్ బాండ్. ఆయన కథలు, నవలలు ఎక్కువగా కొండల ప్రాంతంలో మనుషుల జీవనశైలిని, ప్రకృతిని ప్రతిబింబిస్తాయి. 1956లో ఆయన రాసిన తొలి నవల 'ది రూమ్ ఆన్ ది రూఫ్' (The Room on the Roof) కు జాన్ లెవెల్లిన్ రైస్ ప్రైజ్ లభించింది. తన సుదీర్ఘ కెరీర్‌లో ఆయన 500కు పైగా కథలు, వ్యాసాలు రాశారు. అందులో ముఖ్యంగా పిల్లల కోసం రాసిన పుస్తకాలు 69 ఉన్నాయి. ఇవన్నీ తరతరాల పాఠకులను అలరిస్తూనే ఉన్నాయి.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

- కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో చేరిన తాటిగూడ, భుక్తాపూర్ వాసులు
- కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి
- మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యమని వెల్లడి




**ఆదిలాబాద్ మహా :** మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేద్దామని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్ లో జరిగిన చేరికల కార్య క్రమానికి ఆయన హాజరయ్యారు. 24వ వార్డు తాటిగూడ నుండి తంనేరు నవతా రవి ఆధ్వర్యంలో , 49వ వార్డు భుక్తా పూర్ నుండి కొండ గంగాధర్ , ముడుపు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ లో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. మున్సిపల్ ఎన్నికల ముంగిట పార్టీలోకి చేరికలు జరగడం మంచి పరిణామమన్నారు. 40 వార్డుల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో ప్రతిపక్షాలకు తెలియచేయాలన్నారు.ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల్లో దాదాపు 60శాతానికి పైగా స్థానాలు గెలుచుకున్నామని అదే ఊపుతో రెట్టించిన ఉత్సాహంతో మున్సిపల్ ఎన్నికల్లో కలిసి పని చేద్దామన్నారు.మున్సిపల్ ఎన్నికల పార్లమెంట్ ఇంచార్జి సుదర్శన్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులకు పురపాలక గెలుపును కానుకగా ఇద్దామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్, 500 లకు గ్యాస్ సిలిండర్ ,రేషన్ కార్డులు, సన్నబియ్యం లాంటివెన్నో అందిస్తుందన్నారు. మరొక శుభవార్త అంటూ ప్రతీ మహిళకు నెలకు 2500 రూపాయల పథకం త్వరలో రాబోతుందన్నారు. సీయం రేవంత్ రెడ్డి దీనిని త్వరలో ప్రారంభించబోతున్నారంటూ చెప్పారు.అందుకే ఎన్నో మంచి పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. పురపాలక పీఠం పై కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలన్నారు. పద్మశాలీలు కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడు అండగా ఉండాలన్నారు. అన్నివర్గాలను కలుపుకుపోయి ఖచ్చింతంగా గెలుస్తామన్నారు. తాను గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినా దాదాపు 50వేల ఓట్లు వేసారన్నారు.తను ఓడినా గెలిచినా మీవాడినే అన్నారు. ప్రజల కష్ట సుఖాల్లో ఎల్లప్పుడు అండగా ఉంటానని అన్నారు. అందిరి ఆశీర్వాదం వలనే తాను రాజకీయాల్లో కొనసాగుతున్నానన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడడమే మన లక్ష్యమన్నారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడతాయని ధీమా వ్యక్తం చేసారు. అనంతరం కాప్సీ సర్పంచ్ రాహుల్ ఉప సర్పంచ్ రాజేందర్ పాటిల్ , బాలాపూర్ అచ్యుత్ లను అభినందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి ,ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్, సర్పంచ్ లు వెంకట రెడ్డి , వేణుగోపాల్ రెడ్డి,గంటూ బాయి, మాజీ డీసీసీబీ చైర్మన్లు అడ్డి భోజారెడ్డి , ముడుపు దాబోదర్ రెడ్డి , డీసీసీబీ డైరక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి, భూపెల్లి శ్రీధర్ , నాయకులు కొండ గంగాధర్ , తుమ్మల వెంకట రెడ్డి లోక ప్రవీణ్ రెడ్డి , బేల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫైజల్లా ఖాన్, అల్చేట్టి నాగ్గన్న, యెల్టి భోజారెడ్డి కోలా నర్సింలు, గణపతి రెడ్డి, బొమ్మకంటి రమేష్ , మానే శంకర్ , రుకేష్ రెడ్డి , రఫీక్ , ఎంఏ షకీల్ , మినుకు నారాయణ రెడ్డి దీపక్ రావు , నాగర్కర్ శంకర్,బొమ్మ కంటి రమేష్, ఎల్టీ భోజరెడ్డి,కోలా నరసిములు, రఫిక్, రాజన్న, మినుకు నారాయణ రెడ్డి, బోనగిరి సంటెన్న,సింగిరెడ్డి రాంరెడ్డి ,మహేశ్వరీ,జ్యోతీ , అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచుల శిక్షణా తరగతులు విజయవంతం

**ప్రజలకు జవాబుదారితనంగా వ్యవహరించాలి**



**మంచిర్యాల, మహా :** తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు నూతన సర్పంచులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి, కోర్స్ డైరెక్టర్ డి వెంకటేశ్వర్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం ముల్కల్ల ఐజా ఇంజినీరింగ్ కళాశాలలో నూతన సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కరదీపికలోని అన్ని అంశాల పై సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లచేత శిక్షణను ఇప్పించినట్లు ఆయన తెలిపారు. లైన్ డిపార్ట్మెంట్ అధికారులచేత ప్రత్యేక అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో చెన్నూరు, జైపూర్, హాజీపూర్, లక్షెట్టిపేట, భీమారం, మందమర్రి మండలాలకు చెందిన 101 మంది సర్పంచులు 5 రోజుల పాటు శిక్షణా తరగతులను విజయవంతంగా పూర్తి చేసిన ప్రతీ ఒక్కరికి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మోహన్, సాయి వెంకట్ రెడ్డి, మండల పంచాయతీ అధికారులు శ్రీపతి బాపు రావు, వేదాల శ్రీనివాస్, బుగ్గరాం శ్రీనివాస్, సతీష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు అనిల్ కుమార్, వెంకటేష్, మహేష్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నరేందర్, పంచాయతీ కార్యదర్శులు సుమన్, నరేందర్, నాగరాజు జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది వెంకటేష్, ప్రజ్ఞ, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సమ్మక్క సారమ్మలకు మొక్కుల చెల్లించిన అంజనీపుత్ర ఎస్టేట్స్

**మందమర్రి, మహా:** కోరిన కోరికలు తీర్చే వనదేవతలుగా ప్రఖ్యాతి చెందిన సమ్మక్క సారలమ్మకు తమ కోరికలు తీర్చాలని కోరుతూ అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త మేనేజింగ్ డైరెక్టర్ ఎండి పిల్లి రవి కూతురు శ్రీ నిత్యకు నిలువెత్తు బంగారం మొక్కు చెల్లించుకున్నారు. శుక్రవారం మందమర్రి మార్కెట్ లో జి మార్ట్ వ్యాపారవేత్త గంప ఆంజనేయులు వ్యాపార సముదాయంలో నిలువెత్తు బంగారాన్ని సేకరించి తమ బస్తి గాంధీ నగర్ లో పలువురికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే వన దేవతలు సమ్మక్క, సారలమ్మ తల్లుల కృప కటాక్షాలు తమ పట్ల కరుణాకటాక్షాలు చూపించాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిల్లి రవి కుటుంబ సభ్యులు, మిత్రులు, అనుచరులు, అభిమానులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పదవికి వన్నె తెచ్చే విధంగా పని చేయాలి

- నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధిపై పూర్తి దృష్టి పెట్టాలి
- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ మహా:** సర్పంచ్ పదవికి వన్నె తెచ్చే విదంగా పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఓరియంటేషన్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వేములవాడ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ సర్పంచులు వ్యక్తిగత సమస్యలకు కాకుండా గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపైనే దృష్టి పెట్టాలని సూచించారు. అధికారులతో సమన్వయంగా నడుచుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. గ్రామ పంచాయతీలు,మండల పరిషత్తులు,జిల్లా పరిషత్తుల మధ్య నిధుల కేటాయింపులో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజా అవసరాల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంత ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటారో ప్రజలు దగ్గరగా చూస్తే అర్థమవుతుందన్నారు.తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.అనంతరం పలువురు సర్పంచులు మాట్లాడుతూ సర్పంచ్ ల ట్రైనింగ్ లో అధికారులు ఒక టీచర్ వలే ఓపిక కొద్దీ మేము అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెబుతూ సర్పంచ్ కి ఉండవలసిన పరుదలను ఎంతో చక్కగా వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.



# వేములవాడ మున్సిపల్ కమిషనర్‌గా సంపత్

**వేములవాడ మహా:** వేములవాడ మున్సిపల్ నూతన కమిషనర్‌గా కె. సంపత్ కుమార్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.మున్సిపల్ అధికారులు,సిబ్బంది నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# రౌడీ షీటర్ నగర బహిష్కరణ

**రౌడీయిజంపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఉక్కు పాదం**

**వరంగల్, హన్మకొండ మహా ;** ఆరు మాసాల పాటు రౌడీ షీటర్ ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి నుంచి బహిష్కరణ చేస్తూ వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఇక వేటు తప్పదని రౌడీ షీటర్ ను బహిష్కరించి సీపీ రౌడీయిజం పై వరంగల్ కమీషనరేట్ పోలీసులు ఉక్కుపాదం మోపమనే సంకేతాలు ఇచ్చారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే రౌడీషీటర్ల ఆగడాలను, వారి చేష్టలను ఇక సహించబోమని చాటి చెప్పే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక నుండి ఎవ్వరు చట్టాన్ని ఉల్లంఘించిన కఠిన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కై ముందడుగు వేశారు. ఈ క్రమంలో వరంగల్ మిల్స్ కాలనీకి చెందిన వంచనగిరి సురేష్ అలియాస్ కోతి సురేష్ అనే రౌడీషీటర్ ను ఏకంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుండి బహిష్కరణ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న రౌడీషీటర్ వంచనగిరి సురేష్ అలియాస్ కోతి సురేష్ (31) పై హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం, 1348 ఫస్లి (వరంగల్ మెట్రోపాలిటన్ ఏరియా పోలీస్ చట్టం, 2015) లోని సెక్షన్ 26(1) ప్రకారం ఆరు నెలలు పాటు నగర బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మిల్స్ కాలనీ పోలీస్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ సిపి జారీ చేసిన ఉత్తర్వులను రౌడీషీటర్ వంచనగిరి సురేష్‌కు యాదాద్రి భువనగిరి జిల్లా శివారు ప్రాంతంలో అందజేశారు.

# బాలల హక్కులు, చట్టాలపై విస్తృత అవగాహన కల్పించాలి

- సర్పంచుల శిక్షణలో బాలల హక్కుల అంశాన్ని చేర్చాలి
- బాలల హక్కుల కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి



**కరీంనగర్ మహా :** బాలల హక్కులు, చట్టాలపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డితో పాటు ఐదుగురు సభ్యులు మర్రిపల్లి చందన, బి.అపర్ణ, గోగుల సరిత, ప్రేమలతా అగర్వాల్, బి.వచన్ కుమార్ శుక్రవారం కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని పిల్లల వార్డు, ఎన్ఐసీ కేంద్రం, మాతా శిశు కౌన్సిలింగ్ సెంటర్ సందర్శించారు. చింతకుంట అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న శుక్రవారం సభకు కమిషన్ సభ్యులు హాజరయ్యారు. కరీంనగర్ సఖి కేంద్రం, సప్తగిరి కాలనీలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని, ప్రభుత్వ అంధుల, బధిరుల ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేకుర్తిలోని మైనారిటీ వెల్ఫేర్ స్కూల్ పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో తల్లిపాల బ్యాంకు అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అంధులు, బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు తమకు రావలసిన దివ్యాంగుల పింఛను కోసం వారి వారి గ్రామాలకు వెళ్లకుండా ఇక్కడే పింఛన్ పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పెరగడం మంచి విషయమని తెలిపారు. అయితే సిజేరియన్ శాతాన్ని సాధ్యమైన మేర తగ్గించాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రతి అంగన్వాడి కేంద్రంలో విద్యుత్ సరఫరా తప్పనిసరి చేయాలని పేర్కొన్నారు. పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్టళ్లకు దోమల నియంత్రణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించటం మంచి విషయమని, క్షేత్రస్థాయిలో మరింత మందిని గుర్తించి ఈ స్కూళ్లలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలు లేని దంపతులు, రక్తసంబంధీకుల నుండి దత్తత తీసుకునే వారికి చట్టబద్ధమైన దత్తతపై అవగాహన కల్పించాలని అన్నారు. సఖి కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారికి మహిళా చట్టాల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా బాలల హక్కుల చట్టాల గురించి వివరించాలని, అవసరమైతే బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులను శిక్షణకు ఆహ్వానించాలని తెలిపారు. ఈ సమావేశంలో సిడబ్ల్యుసి చైర్పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి, డిసిపిఓ పర్విన్, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, డిహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ శ్రీలత, సఖి అడ్మిన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

- హ్యాండ్ బుక్ క్షుణ్ణంగా చదవాలి
- కలెక్టర్ పమేలా సత్పతి
- కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆర్వో, ఏఆర్ఓలకు శిక్షణ



**కరీంనగర్ మహా :** పొరపాట్లకు తావివ్వకుండా మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని కరీంనగర్ నగరపాలిక, హుజురాబాద్, చొప్పదండి , జమ్మికుంట మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి టీఓటీ, ఆర్వో, ఏఆర్ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి కలెక్టర్ హాజరై మాట్లాడారు హ్యాండ్ బుక్ ను క్షుణ్ణంగా చదవి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఆర్వోల పాత్ర కీలకమన్నారు. నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి విషయం పరిశీలిస్తూ.. ఏఆర్ఓలు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ క్రాస్ చెక్ చేసుకుంటూ సమస్యలు తలెత్తకుండా ముందు చూపుతో వ్యవహరించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, నామినేషన్ల స్వీకరణ , స్క్రూటీని చేసే విధానం వివరించారు. ఏవైనా అనుమానాలు ఉంటే ఉన్నత అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలవేళ అప్రమత్తంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. ఆర్వోలు, ఏఆర్ఓలు తమ విధులను పక్కాగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఉర్సు చెరువు సుందరికరణ పనులను ప్రారంభించండి

**నగర మేయర్, కమీషనర్**

**వరంగల్ మహా;** వరంగల్ నగరంలోని ఉర్సు చెరువు సుందరికరణ పనులను వెంటనే ప్రారంభించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ పరిధి ఉర్సు చెరువు ప్రాంతం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్సు చెరువు సుందరికరణ అభివృద్ధి చేయడానికి రూ.2 కోట్లు మంజూరు అయినందున అట్టి నిధులతో సుందరీకరించడం జరుగుతుందని ఇందుకోసం టెండర్ ప్రక్రియ పూర్తి అయినందున అందుకు అనుగుణం గా డిజైన్ రూపొందించి, ఈ ప్రాంతం లో రేయిలింగ్, గ్రీనరీ ఏర్పాటుతో పాటు సమగ్ర సుందరికరణ చేయాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ సంతోష్ బాబు, సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను, ఏ ఈ సౌజన్య పాల్గొన్నారు.

# ప్రమాణాలతో కూడిన విద్యనందించడమే ప్రభుత్వ ధ్యేయం

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెల్లడి**



**కరీంనగర్ మహా :** అన్నివర్గాలకు చెందిన పేద విద్యార్థులందరికీ ఒకే చోట అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కరీంనగర్ జిల్లా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని యాదవులపల్లిలోని ప్రభుత్వం 200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణం పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నదని, అందులో భాగంగానే తొలి విడుతలో మానకొండూర్ నియోజకవర్గానికి మంజూరైన స్కూల్ ను యాదవులపల్లిలో ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన వివరించారు. 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర సామాజిక వర్గాలకు చెందిన సుమారు 3వేల మంది విద్యార్థులు ప్రవేశాలు పొందుతారన్నారు.4వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఇక్కడ చదువుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. వీటిలో అడ్మినిస్ట్రేషన్ బ్లాక్, అకాడమిక్ బ్లాక్, స్టాఫ్ క్వార్టర్స్, లైబ్రరీ, క్రీడా ప్రాంగణం, బాలురు, బాలికల హాస్టల్ బ్లాకులు నిర్మిస్తారని, బోధన, బోధనేతర సిబ్బందికి కూడా నివాస సముదాయాలు ఇందులో ఉంటాయని, ఒక్కో భవంతి నిర్మాణానికి రూ. 135 కోట్లు , ఇతరత్రా అవసరాలు, పనుల కోసం అదనంగా రూ.65కోట్లు వెరసి రూ.200 కోట్ల చొప్పున ప్రభుత్వం కేటాయించిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో వివక్షతకు గురైన రంగాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈడబ్ల్యూఐడీసీ కార్యనిర్వాహక ఇంజినీర్ ఏ.అసోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి జె.భాగ్యలక్ష్మి, సహాయ వ్యవసా సంచాలకులు ఎన్.శ్రీధర్, తిమ్మాపూర్ తహశీల్దార్ కె.శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ఎన్.ఆర్, మల్హోత్రా, మండల విద్యాధికారి వి.శ్రీనివాస్, మానకొండూర్ మండల విద్యాధికారి ఎం.మదుసూదనాచారి, తిమ్మాపూర్ మండల వైద్యాధికారి డాక్టర్ ప్రస్కిల్లా, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్( తిమ్మాపూర్), నందగిరి రవీంద్రచారి(మానకొండూర్), గోపగోని బస్వయ్యగౌడ్( శంకరపట్నం), ముస్కు ఉపేందర్ రెడ్డి(గన్నేరువరం), పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గోపు మల్లారెడ్డి, బుధారపు శ్రీనివాస్, రాము,రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, మర్రి ఓదెలు యాదవ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ,తిరుమల్ రెడ్డి,మడుపు ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్, తాళ్లపల్లి నరేష్, సురేష్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రామిడి తిరుపతి, బండి మల్లేశం, బోళ్ల మురళీధర్, సాయిరి దేవయ్య , సింగిరెడ్డి జనార్ధన్ రెడ్డి, గొట్టె మధు, రవీందర్ రెడ్డి, అంజిరెడ్డి, తిరుపతి, రాజిరెడ్డి, కోరం రాజిరెడ్డి తాడిచర్ల తిరుపతి రామగిరి తిరుమల తిరుపతి జనగం రాజయ్య మీస రవీందర్ , కత్తెరమల్ల రత్నంతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ,ఉప సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు హాజరయ్యారు.

**వ్యవసాయ యంత్రాలు,పనిముట్ల పంపిణీ**

వ్యవసాయశాఖ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మానకొండూర్,శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం మండలాలకు మంజూరైన వ్యవసాయ యంత్రాలు, పనిముట్లను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రైతులకు అందజేశారు. ఆయా మండలాలకు చెందిన 36 మంది రైతులకు 33.35 లక్షల రూపాయల రాయితీతో ఈ యంత్రాలు,పనిముట్లను శుక్రవారం యాదవులపల్లి గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి జె.భాగ్యలక్ష్మి, ఏడీఏ శ్రీధర్, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు కె.శ్రీనివాస్ రెడ్డి, జె.సురేందర్, జె.కిరణ్మయి, టెక్నికల్ ఏవో టి.రమ్యశ్రీ తోపాటు రైతులు తదితరులు ఉన్నారు.

**చేనేత కార్మికులకు రుణమాఫీ పత్రాల అందజేత**

చేనేత కార్మికుల రుణమాఫీ పథకం కింద మానకొండూర్ మండలం ఊటూరు చేనేత పారిశ్రామిక సహకార సంఘానికి చెందిన 32 మంది నేత కార్మికులకు రుణమాఫీ పత్రాలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. 32 మంది నేత కార్మికులకు 20,19,500 రూపాయల మేరకు రుణ మాఫీ జరిగింది. ఈ రుణమాఫీ పత్రాల జారీ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ సహాయ సంచాలకుడు జి.రాఘవరావు, అభివృద్ధి అధికారి అజహర్ వాహబ్, ఊటూరు చేనేత సంఘం చైర్మన్ ఊషకోయిల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

**తిమ్మాపూర్ మండల సర్పంచులకు సన్మానం**

తిమ్మాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నూతన సర్పంచులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సన్మానించారు. తిమ్మాపూర్ పంచాయతీ పరిధిలోని యాదవులపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ సర్పంచులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, తిమ్మాపూర్ మండల ఎంపీడీవో మల్హోత్రా, మండల తహసీల్దార్ కె.శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి మేడారం జాతరను సక్సెస్ చేద్దాం

- రోడ్ల పై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలి
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**వరంగల్ హన్మకొండ మహా;** రానున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో పోలీస్, ఆర్టీసీ అధికారులతో సమన్వయ సమావేశాన్ని శుక్రవారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా గత జాతర సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన ప్రాంతాలు, కారణాలతో పాటు, పోలీస్, ఆర్టీసీ సంయుక్తంగా తీసుకోవాల్సిన చర్యల పై అధికారులు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా మేడారం జాతర ఆర్టీసీ శాఖ చేసిన ఏర్పాట్ల పై ఆర్టీసీ రీజినల్ మేనేజర్, విజయ భాను పోలీస్ కమిషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మేడారం జాతరకు తరలి వస్తున్న భక్తుల రద్దీని గమనిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సి వుంటుందని, మేడారం కు వెళ్లే మార్గంలో బస్ లు నిలిపి వేసి ప్రయాణికులకు టికెట్లు జారీ చేయద్దని, aగతంలో సమస్యలు సృష్టించిన డ్రైవర్ల విధుల్లోకి తీసుకోవద్దని, డ్రైవర్లకు తప్పనిసరిగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఒక వేళ బస్ బ్రేక్ డౌన్ అయితే రోడ్డు పై నిలిచిన పోయిన బస్ ను తక్షణమే మరమ్మత్తు చేసే విధంగా మెకానిక్లను అందుబాటులో వుండే విధంగా క్యాంప్ లను ఏర్పాటు చేయాలని, బస్సులను రోడ్ల ఇరువైపులా నిలిపివేయవద్దని బస్టాండ్ నుండి బయలుదేరే బస్సులు ఎక్కడ అగకుండా మేడారం బస్టాండ్ లో మాత్రమే బస్ అగే విధంగా చర్యలు తీసుకోవాలని, కాగా భక్తులు కాలకృత్యాలు తీర్చుకొని, తినుబండారాలు తమ వెంట తెచ్చుకోవాలని బస్టాండ్ లో అధికారులు విస్తృతం ప్రచారం చేయాలని సీపీ ఆర్టీసీ అధికారులకు వివరించారు. హన్మకొండ బాలసముద్రం నుండి జాతరకు వెళ్లే బస్సులకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అదే విధంగా నగరంలో ఏదైనా ట్రాఫిక్ అంతరాయం కలిగితే జాతరకు వెళ్లే బస్సులను ప్రత్యామ్నాయ మార్గాల నుండి తరలించేందుకు తగు ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో డీసీపీలు అంకిత్ కుమార్, దార కవిత, ఆర్టీసీ , ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు సత్యనారాయణ, జితేందర్ రెడ్డి, జానీ న్సర్సింహులు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్. యంలు భాను కిరణ్, మహేష్, డిపో మేనేజర్లు రవి చందర్, అర్పిత,ధర్మాసింగ్, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతా రెడ్డి, వెంకన్న, సుజాత ఇతర పోలీస్, ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## తాళ్ల పద్మావతి కళాశాలలో వసంత పంచమి వేడుకలు

**పాల్గొన్న మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్**

**వరంగల్ మహా;** వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్ల పద్మావతి కళాశాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమంలో మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం సీఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూనే, సమాజం లో నెలకొన్న పరిస్థితి, సమాజానికి పెను సవాలుగా మారుతున్నటువంటి సైబర్ క్రైమ్, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది కలిసి సీఐ బొల్లం రమేష్ ను శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జనగామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- జిల్లా అభివృద్ధికి కలెక్టర్ చూపుతున్న చొరవ అభినందనీయం
- రాష్ట్ర మంత్రి సీతక్క
- పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి



**జనగామ మహా;** జనగామ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం ఆమె జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి పట్టణ పరిధిలో కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జనగామ బైపాస్ రోడ్డు వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన ఆకర్షణీయమైన ఫౌంటెన్ శిల్పాలను, అలాగే బస్టాండ్ చౌరస్తా జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సూర్య నమస్కారాల శిల్పాలను మంత్రి ఆవిష్కరించారు. పట్టణంలోని బతుకమ్మ కుంటలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆమె పరిశీలించి, ప్రారంభించారు. మరమ్మతులు, పునరుద్ధరణ పనులు పూర్తి చేసుకున్న ఆర్ అండ్ బీ బంగ్లాను మంత్రి ప్రారంభించారు. అనంతరం పట్టణ ప్రజల సౌకర్యార్థం నిర్మించిన నూతన వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను ఆవిష్కరించి, అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణ ప్రగతిలో ఈ పనులు మైలురాయిగా నిలుస్తాయని, ముఖ్యంగా జిల్లా అభివృద్ధికి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా చూపుతున్న చొరవ అభినందనీయమని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డివో గోపిరాం, జడ్పీ సీఈఓ మాధురి షా, మున్సిపల్ అధికారులు, ఆర్ అండ్ బీ ఇంజినీరింగ్ అధికారులు, ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశభక్తికి, పోరాట స్ఫూర్తికి ప్రతిరూపం నేతాజీ

**బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



**వరంగల్ మహా;** భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అపూర్వమైన త్యాగం చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ని పురస్కరించుకుని, వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కరీమాబాద్ ప్రాంతంలో సుభాష్ కమిటీ అధ్యక్షులు పూదరి అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారు పాల్గొని, విగ్రహానికి పూలమాలలు వేసి సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ చేసిన త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశభక్తి, శౌర్యం, నాయకత్వానికి సుభాష్ చంద్రబోస్ చిరునామ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పూదరి అజయ్ గౌడ్, ఉపాధ్యక్షులు నాగపురి సంతోష్ గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, జిల్లా కార్యదర్శి మందా శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కోమాకుల నాగరాజు, సీనియర్ నాయకులు మాచర్ల చిన్నారావు,కూచన క్రాంతి, బీజేవైఎం తూర్పు నియోజకవర్గ గొడిశాల కార్తీక్ గౌడ్, యూత్ నాయకులు ఆదిత్య చిన్న మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జాన్ పహాడ్ దర్గా ఉరుసులో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్

**హుజూర్ నగర్ మహా:** సూర్యాపేట జిల్లా పాలకిడు మండలంలో ప్రతి ఏటా అంగరంగ వైభవంగా జాన్ పహాడ్ ఉర్సు తరతరాలుగా అనాదిగా కులమతాలకు అతీతంగా హిందూ ముస్లిం అన్న తారతమ్యం లేకుండా భక్తి శ్రద్ధ లతో అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ. ఉర్సు మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ఊరేగింపుగా గంధం తో దర్గాలో ప్రవేశించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా జాన్ పహాడ్ దర్గా ముజావర్ సయ్యద్ జానీ,ముజావర్ షేక్ సైదా లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు

## ఓటర్ నమోదు ప్రతి ఒక్కరి బాధ్యత

**వరంగల్ జిల్లా డి ఐ ఓ డాక్టర్ శ్రీధర్ సుమన్**



**వరంగల్ మహా;** వరంగల్ డి ఐ ఓ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య కార్యక్రమం వక్తృత్వ తో పాటు వ్యాసరచన పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 18 సం. ల వయసు పూర్తయిన వయోజనులు నూతన ఓటర్లుగా నమోద వడానికి కృషి చేయాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. శుక్రవారం నాడు వరంగల్ నగరంలోని ఏవీవీ జూనియర్ కళాశాల మరియు శ్రీమేధ జూనియర్ కళాశాలల్లో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవ పోటీలను పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పలు కళాశాలల్లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విద్యార్థుల ఆలోచనలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సం. జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కొత్త ఓటర్లను సన్మానించడం. ఎపిక్ కార్డుల జారీ, ప్రతిజ్ఞ నిర్వహించడం ఆనవాయితీ అని అన్నారు. పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను సర్టిఫికేట్లు, బహుమతులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాళ్ల ఎస్. సంజీవ, వీరన్న, ఎన్నెస్సెస్ ప్రోగ్రాంj అధికారి శ్రీనివాస రావు, బరుపాటి గోపి ,డాక్టర్ శ్రీధర్,అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**హుజూర్ నగర్ మహా** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం హుజూర్ నగర్ టిడిపినాయకులు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హుజూర్ నగర్ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. కలియుగ ఆరాధ్య దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో లోకేష్ జీవించాలని,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధితో పాటు తెలంగాణ ప్రాంతంలో కూడా వారి సేవలను విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్, హుజూర్ నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు కోమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్, వల్లపు దాసు కోటయ్య గౌడ్, చింతలపాలెం మండల పార్టీ అధ్యక్షులు మేకల రామారావు యాదవ్, గుండెబోయిన వెంకన్న యాదవ్ ఉదారి వెంకటయ్య వెంకటేశ్వరరావు,బీసీ సంఘం నాయకులు పిల్లుట్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ మహా;** వరంగల్ జిల్లాలో ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ నమోదు ప్రక్రియను వంద శాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ రిజిస్ట్రేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి (డీఎస్సీడీవో), జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వరంగల్ జిల్లాకు ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ కింద 2,421 మంది విద్యార్థుల లక్ష్యం నిర్దేశించబడగా, ఇప్పటివరకు కేవలం 40 శాతం మాత్రమే నమోదు పూర్తయ్యిందని తెలిపారు. మిగిలిన అర్హులైన విద్యార్థులందరినీ గుర్తించి, 100 శాతం నమోదు సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎస్సీ విద్యార్థుల వివరాలను సేకరించి మండల విద్యాధికారులకు నివేదికలు అందించాలని ఆదేశించారు. ఆ వివరాల ఆధారంగా విద్యార్థులు కుల ధృవీకరణ పత్రం, ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంక్ ఖాతా సిద్ధం చేసుకుని, మీ సేవ కేంద్రాల ద్వారా ప్రీమెట్రిక్ స్కాలర్షిప్‌కు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 9,10వ తరగతులు చదువుతున్న ఎస్సీ విద్యార్థులందరూ ఈ పథకానికి అర్హులని, ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి రూ.3,500 స్కాలర్షిప్ అందజేస్తామని కలెక్టర్ వివరించారు. ఈ పథకానికి అవసరమైన పత్రాలుగా ఆధార్ కార్డు, ఆధార్ సీడెడ్ బ్యాంక్ ఖాతా, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో ఉండాలని తెలిపారు. వరంగల్ జిల్లాలోని అర్హులైన ప్రతి ఎస్సీ విద్యార్థి ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు మండల విద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మిషనరీ గ్రాహం స్టెయిన్స్ ఇద్దరు కుమారులు(పిలిఫ్,తిమోతి)26 వర్ధంతి

**రెవ. జలగం జేమ్స్ సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు**



**సూర్యాపేట జిల్లా మహా:** శాంతినగర్ సూర్యాపేట జిల్లా కేంద్రం శాంతినగర్ నందు శుక్రవారం సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్ ఆధ్వర్యంలో హత సాక్షి గ్రాహం స్టెయిన్ 26 వ వర్ధంతి నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ పాల్గొని పాస్టర్స్ తో కలిసి నివాళులు అర్పించినారు.అనంతరం వారు మాట్లాడుతూ నేడు ఆకాశానికి ఒక నక్షత్రం ఎక్కిన రోజనీ భారతదేశం లో ఇది చీకటి రోజు అనీ అభివర్ణించారు గ్రాహం స్టెయిన్ ఆస్ట్రేలియాకు చెందిన గొప్ప మిషనరీ ఆయన 1999లో తన ఇద్దరు కుమారులతో సహా ఒడిశాలోని మనోహర్‌పూర్‌లో దారుణంగా హత్యకు గురయ్యారనీ, జనవరి 23,1999న ఆయన తన కుమారులతో (ఫిలిప్, తిమోతి) కలిసి జీపులో ప్రయాణం చేస్తూ రాత్రి వేల మంచు కురుస్తున్న సమయంలో చలికి జీపు ఆపి నిద్రిస్తుండగా దుండగులు నిప్పు పెట్టి జీపు కాల్చిన సంఘటనలో ముగ్గురు హత్యచేయబడి హతసాక్షి కాబడ్డారని ఈ సంఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందనీ ఆరోజుల్లో కనీసం మనుషులు ముట్టుకోవడానికి అసహ్యించుకునే కుష్టిరోగుల గాయాలు తుడుస్తూ కట్లు కడుతూ 35 సంవత్సరాల పాటు వారికి వైద్యం అందించిన గ్రహం స్టెయిన్స్ మిషనరీని అతని పిల్లలను మతం అనే ఉన్మాదంతో కారులో బంధించి సజీవ దహనం చేసి నేటికి 26 సంవత్సరాలనీ, పేద రోగుల పట్ల మిషనరీ స్టెయిన్స్ చూపిన ప్రేమ ఎంతో ఉన్నతమైనదనీ ఆయన కుష్ఠ రోగుల మధ్య ఎంతో గొప్పగా సేవా చేసేవరని మన దేశం లో మనుషులు గాయలతో పుండ్లతో ఎంతో బాధపడుతుంటే తన హృదయం పరితపించి వారిని హక్కున చేర్చుకొని గాయాలు కడిగి వారికీ ఉచితంగా మందులు ఇచ్చి బాగుచేస్తే ఓర్వలేక మతోన్మాదులు దాన్ని మత ప్రచారం చేస్తున్నాడనే నెపంతో భయంకరంగా హత్య చేశారని ఆయన భార్య కుటుంబం హత్య చేసిన నరరాక్షసులపై చూపిన క్షమాగుణాన్ని భారతదేశ ప్రజలు ఇప్పటికి గుర్తుంచుకున్నారనీ గ్రాహం స్టెయిన్ మరణం ఒక విషాదకరమైన సంఘటన కానీ ఆయన మానవతా సేవ ఆయన కుటుంబం చూపిన క్షమాగుణం భారతదేశం లో తరతరాలుగా గుర్తుండిపోతాయనీ ఆయన భార్య గ్లాడిస్ స్టెయిన్ చంపిన వారిని క్షమించి యేసు క్రీస్తూ ప్రేమను వెల్లడి పరిచరని, ఆమె సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 2005లో పద్మశ్రీ పురస్కారం అందించిగౌరవించడం జరిగిందన్నారు.బిషప్ కోక యేసురత్నం, పాస్టర్ కొమ్ము హోసన్నా, పాస్టర్ రెడ్డిపల్లి ప్రేమ్ సాగర్, పాల్వాయి అజయ్, కత్తుల సుధాకర్ పాల్గొన్నారు



## వనితా టీ, స్నాక్స్ స్టాల్ లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**జనగామ మహా;** జనగామ మెప్మా, డిఆర్డిఎ ఆధ్వర్యంలో బతుకమ్మ కుంటలో ఏర్పాటు చేసిన వనితా టీ, స్నాక్స్ స్టాల్ లను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్క్ కు వచ్చే ప్రజలకు, చిన్నారులకు, రుచికరమైన టీ, పౌష్టికాహారానికి సంబంధించిన చిరు తిళ్లను అమ్మాలని సూచించారు. ముఖ్యంగా రుచితో పాటు, టీ స్టాల్స్ ఎప్పుడు పరిశుభ్రం గా ఉంచాలని వారికి సూచించారు.

## కాల పరిమితి ముగిసిన వాహనాలపై సత్వరమే చర్యలు చేపట్టండి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**




**హన్మకొండ మహా;** నియమ నిబంధనల ప్రకారం కాల పరిమితి ముగిసిన వాహనాల పై సత్వరమే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రోడ్డు భద్రతా కమిటీ సమావేశాన్ని ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా వివిధ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి, రవాణా, పోలీస్, ఇతర శాఖల అధికారులు రోడ్డు భద్రతకు సంబంధించిన వివిధ అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా అంశాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మేడారం జాతర నేపథ్యంలో రోడ్డు మార్కింగ్ పనులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రజల్లో మరింత అవగాహన చర్యలు చేపట్టాలని అన్నారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగినవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు డివైడర్ ల వద్ద సెంట్రల్ లైటింగ్ సిస్టం సరిగా పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన కూడళ్ల లో లైట్ల కెపాసిటీని పెంచాలని, ముఖ్యంగా హసన్పర్తి ఎల్కతుర్తి రోడ్డు, కే.యూ.సి. హసన్పర్తి పెద్ద చెరువు, ఆత్మకూరు తదితర ఏడు చోట్లను ప్రమాద కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని, ప్రమాదాలకు గల కారణాలు తెలుసుకొని తక్షణమే చర్యలు చేపట్టాలని సూచించారు. యువత అధిక స్పీడ్ గా వెళ్లడం ద్వారా అధికంగా ప్రమాదాలకు గురి కావడం జరుగుతుందని, అందుకు గాను ఉన్నత విద్యను అభ్యసించే 18 సంవత్సరాలు దాటిన యువతకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రధాన రోడ్లపై సీ సీ కెమెరాలు ఏర్పాటు తోపాటు నిర్వహించాలని పోలీసు అధికారులను సూచించారు. 15 సంవత్సరాలు పూర్తయిన పాఠశాల వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్ జారీ చేయడం జరగదని, రోడ్డుపై నడిపితే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. జిల్లాలో 7 ఓవర్ ,38 డ్రంక్ అండ్ డ్రైవ్ లోడ్ వాహనాలకు కేసులు నమోదు చేశామని రవాణా శాఖ ఉప కమిషనర్ సురేష్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, రవాణా శాఖ ఉప కమిషనర్ సురేష్ రెడ్డి, డిటి ఓ వేణిగోపాల్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, ఆర్టీసీ డిపో మేనేజర్ ధరమ్ సింగ్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి వేణుగోపాల్, ఎం వి ఐ రమేష్ రాథోడ్, జి డబ్ల్యూఎంసి డి.ఈ. శ్రీకాంత్, డి.ఈ.ఓ గిరిరాజ్ గౌడ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల,50 కోట్ల రూపాయలతో కోదాడ జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన

**మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**



**సూర్యాపేట జిల్లా మహా:** "వ్యవసాయం ఒక విజ్ఞానమని" ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీలక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి చిత్రపటాన్ని అందజేశారు. దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని సందర్శించి లబ్ధిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్ నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. "వ్యవసాయం ఒక విజ్ఞానమని", ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరులను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు.

**హుజూర్ నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యం: రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85 శాతం మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. మట్టపల్లి అభివృద్ధికి తన వంతు శాయ శక్తుల ఇదివరకే కృషి చేశానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. హుజూర్ నగర్ నుండి మట్టపల్లి వరకు 80 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని,గతంలో 50 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించామని చెప్పారు.కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటైనకైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్ నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు.

**ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుంది రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వెర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పై దాడికి యత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలు



**మంత్రి సీతక్క సమక్షంలోనే ఘటన**

**జనగామ మహా;** జనగామ పట్టణంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో విచ్చేసిన మంత్రి సీతక్కతో పాటు పాల్గొన్న జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పై మంత్రి సీతక్క సమక్షంలోనే కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి యత్నించారు. ఈ సందర్భంగా వారు మద్యం తాగి వచ్చి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పై కుట్రపూరితంగానే దాడికి యత్నించిన తీరు పై బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మండిపడ్డారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులకు, బీఆర్ఎస్ నాయకులకు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం, తోపులాట జరిగింది, రంగంలో దిగిన పోలీసులు వారిని వారించి శాంతిభద్రతలు విఘాతం కలగకుండా ఘటన స్థలం నుండి వెళ్లగొట్టారు. ఈ కార్యక్రమానికి కావాలనే కొంతమంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మద్యం తాగించి ఉద్దేశపూర్వకంగానే దాడి చేయించారని బీఆర్ఎస్ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

ANN Telugu & Mahaa Daily Presents

# HEALTH & BUSINESS ICON AWARDS 2026

**February 2026**

మహా పత్రిక
WWW.MAHAADAILY.COM | సినిమా వార్తలు | MOVIE NEWS | శనివారం, హైదరాబాద్ | 24-01-2026
ANN తెలుగు




# అప్పుడు యాత్ర.. ఇప్పుడు పాదయాత్ర

మమ్ముట్టి 'పాదయాత్ర' చేసేందుకు రెడీ అయిపోయారు. స్వతహాగా ఈయన మలయాళ హీరోనే అయినప్పటికీ తెలుగులోనూ బోలెడంత ఫాలోయింగ్ ఉంది. ఇప్పటికీ ఓటీటీల్లో డబ్బింగ్ చిత్రాల రూపంలో అప్పుడప్పుడు పలకరిస్తూనే ఉన్నారు. ఇప్పుడు 'పాదయాత్ర' గురించి అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవితం ఆధారంగా గతంలో తీసిన 'యాత్ర' సినిమాలో మమ్ముట్టి టైటిల్ రోల్ పోషించారు. వైఎస్ఆర్‌గా అద్భుతమైన యాక్టింగ్ చేసి ఆకట్టుకున్నారు. రీసెంట్ టైంలో అయితే తన నిర్మాణంలోనే కన్నూర్ స్క్వాడ్, కలంకావళ్ అనే చిత్రాలతో వావ్ అనిపించారు. కలంకావళ్ చిత్రంలో అయితే మహిళల్ని చంపే సైకో పాత్రలో అలరించారు. ఇప్పుడు తన నిర్మాణంలోనే 'పాదయాత్ర' అనే మూవీని ప్రకటించారు. సాధారణంగా 'పాదయాత్ర' అంటే రాజకీయ పరిభాషలోనే ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. మరి మమ్ముట్టి ఇప్పుడు తీయబోయేది కూడా పొలిటికల్ సినిమాయేనా? లేదంటే ఏదైనా డిఫరెంట్ కాన్సెప్ట్ అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతానికైతే పోస్టర్ మాత్రమే రిలీజ్ చేశారు.

ఈ చిత్రానికి అదూర్ గోపాలకృష్ణన్ దర్శకుడు. 84 ఏళ్ల ఈ డైరెక్టర్‌తో మమ్ముట్టి.. 32 ఏళ్ల తర్వాత మళ్లీ కలిసి పనిచేయనుండటం విశేషం. గతంలో వీళ్లిద్దరూ 'విధేయన్' అనే మూవీ చేశారు. దానికి బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా జాతీయ అవార్డ్ కూడా వచ్చింది. అదూర్ గోపాలకృష్ణన్ విషయానికొస్తే.. 1965 నుంచి ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. ఎక్కువగా డాక్యుమెంటరీలు తీశారు. కొన్ని ఫీచర్ ఫిల్మ్స్ కూడా తెరకెక్కించారు. 1972లో ఈయన తీసిన 'స్వయంవరం' చిత్రానికి ఉత్తమ సినిమా, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, ఉత్తమ సినిమాటోగ్రాఫర్ విభాగాల్లో జాతీయ అవార్డులు వచ్చాయి. తర్వాత కాలంలోనూ 'కొడియట్టం', విధేయన్, మధిలుకళ్, అనంతరం, ముఖాముఖం, ఎలిపత్యం, కథాపురుషన్, నిళల్ కుతు, నాళ్ పెన్నుంగళ్ తదితర మూవీస్‌తోనూ ఈయన జాతీయ అవార్డులు దక్కించుకున్నారు. చివరగా 2016లో ఓ సినిమా చేసిన ఈయన.. ఇన్నాళ్లకు మమ్ముట్టి కలిసి పనిచేయబోతుండటం ఇంట్రెస్టింగ్‌గా అనిపిస్తుంది. ఈసారి 'పాదయాత్ర'తో మరో జాతీయ అవార్డ్ కొడతారేమో చూడాలి?







# 'నో' అనగలిగితేనే నిజమైన శక్తి..

'నో' అనగలిగితేనే నిజమైన శక్తి.. ఐశ్వర్యరాయ్ ఆసక్తికర వ్యాఖ్యలునేటి సమాజంలో చాలా మంది తమ సొంత ఆలోచనలను పక్కన పెట్టి, ఇతరులు చెప్పిందే శాసనంగా భావిస్తూ ముందుకు సాగుతున్నారు. నిజానిజాలు తెలుసుకునే ప్రయత్నం చేయకుండా, ఎదుటివారు చెప్పిన ప్రతీ మాటకీ తల ఊపడం ఒక అలవాటుగా మారిపోయింది. అర్థం కాని విషయాలు అర్థమైనట్లుగా నటించడం, ఇష్టం లేకపోయినా పరిస్థితుల ఒత్తిడితో ఒప్పుకోవడం... ఇవన్నీ ఈ తరంలో ఎక్కువగా కనిపిస్తున్న అంశాలు. ప్రత్యేకంగా మహిళలు ఈ విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మానసిక నిపుణులు చెబుతున్నారు. కుటుంబంలోనైనా, ఉద్యోగ జీవితంలోనైనా, సమాజంలోనైనా తమ భావాలను లోపలే దాచుకుని, ఇతరుల సంతృప్తి కోసమే నిర్ణయాలు తీసుకోవడం చివరకు మానసిక ఒత్తిడికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు.

ఇటీవల ఈ అంశంపై ప్రముఖ నటి ఐశ్వర్యారాయ్ చేసిన వ్యాఖ్యలు విస్తృత చర్చకు దారి తీశాయి. "మహిళలకు ఉన్న అతిపెద్ద ఆయుధం వారి గొంతుకే" అని ఆమె స్పష్టంగా పేర్కొన్నారు. నచ్చని విషయం ఎదురైనప్పుడు నిర్మొహమాటంగా 'నో' చెప్పగలగడమే నిజమైన ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు. ఓపెన్‌గా తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచినప్పుడే మహిళల్లోని శక్తి, సామర్థ్యాలు బయటకు వస్తాయని ఆమె అన్నారు. విజయాలను ఎంత ఆనందంగా స్వీకరిస్తామో, వైఫల్యాలను కూడా అంతే ధైర్యంగా ఎదుర్కోవాలని ఆమె సూచించారు. మన విలువలకు విరుద్ధంగా ఉన్న వాటిని తిరస్కరించడం తప్పు కాదని, అవసరమైన చోట 'నో' చెప్పడం వల్ల ఆత్మగౌరవం మరింత పెరుగుతుందని ఆమె తెలిపారు. అలా చేయడం ద్వారా మానసికంగా ప్రశాంతత లభిస్తుందని మానసిక నిపుణులు కూడా స్పష్టంగా చెబుతున్నారని గుర్తు చేశారు.

జీవితంలో కొన్ని హద్దులు గీసుకుని జీవించినప్పుడే వ్యక్తిగత విలువ, సామాజిక గౌరవం పెరుగుతాయని నిపుణుల అభిప్రాయం. సులభమైన పనులనే కాదు, కష్టమైన పరిస్థితులను కూడా ఒక సవాల్‌గా తీసుకుని ముందుకు సాగినప్పుడే నిజమైన ఎదుగుదల సాధ్యమవుతుందని వారు సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఐశ్వర్యారాయ్ సినీ ప్రయాణం కూడా ఇదే ధైర్యమైన నిర్ణయాలకు ప్రతీకగా మారిందని అభిమానులు భావిస్తున్నారు. ఇటీవల కొన్ని అవకాశాలు వచ్చినా, తనకు నచ్చని పాత్రల్ని స్వీకరించకుండా వెనక్కి తగ్గిన ఆమె నిర్ణయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కిన 'పొన్నియన్ సెల్వన్' ఆమె చివరి సినిమా కాగా, అదే దర్శకుడి 'ఇరువార్' చిత్రంతోనే ఆమె నటిగా పరిచయమైంది. కెరీర్ ఆరంభం నుంచి ముగింపు వరకు తన నిర్ణయాల్లో స్పష్టతను చూపిన అరుదైన నటిగా ఐశ్వర్యారాయ్ నిలిచారని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# కిక్ బాక్సింగ్ నేర్చుకున్నాను: వర్ష బొల్లమ్మ

వర్ష బొల్లమ్మ లీడ్ రోల్‌లో ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వంలో రూపొందిన వెబ్ సిరీస్ 'కానిస్టేబుల్ కనకం'. ఈ సిరీస్‌లో మేఘా లేఖ, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల కీలకపాత్రల్లో నటించారు. కోవెలమూడి సత్య సాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మించిన ఈ సిరీస్ రెండు సీజన్స్‌గా ఈటీవీ విన్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో స్ట్రీమింగ్ అయ్యింది. ఈ రెండు సీజన్స్‌ను కలిపి ఓ సినిమాగా రిలీజ్ చేయబోతున్నారు. అలాగే 'కానిస్టేబుల్ కనకం చాప్టర్ 3: కాల్‌ఘాట్' పేరుతో సినిమా రూపొందిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన 'కానిస్టేబుల్ కనకం చాప్టర్ 3: కాల్‌ఘాట్' గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు కె. రాఘవేంద్రరావు, నిర్మాత అశ్వినీదత్ పాల్గొని, సినిమా విజయాన్ని ఆకాంక్షించారు. "'చాప్టర్ 3: కాల్‌ఘాట్' కోసం కిక్ బాక్సింగ్ నేర్చుకున్నాను" అని చెప్పారు వర్ష బొల్లమ్మ. "'కాల్‌ఘాట్' చాలా ఇంపాక్ట్‌ఫుల్‌గా ఉంటుంది" అన్నారు ప్రశాంత్.

# యాక్టర్స్ వేశ్యలు!

సినిమా ఇండస్ట్రీ అంటే చాలామందిలో చెడు అభిప్రాయం ఉంది. అందుకే ఈ ఇండస్ట్రీలోకి వెళ్తామనగానే పేరెంట్స్ అంత ఈజీగా అస్సలు ఒప్పుకోరు. మరీ ముఖ్యంగా అమ్మాయిల్ని అసలే అనుమతించరు. తన ఇంట్లో అయితే అమ్మ చచ్చిపోతానని బెదిరించిందంటోంది బాలీవుడ్ నటి సయాని గుప్తా. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. నా చదువైపోగా ఓ ఉద్యోగం సంపాదించాను. మంచి సంపాదన.. సీజన్‌లో కనిపించింది. బాగానే డబ్బులు వచ్చేవి. ఏడాదిన్నరపాటు జాబ్ చేశాను, కానీ అది నాకు సంతృప్తినివ్వలేదు. యాక్టింగ్ ఫీల్డ్‌లోకి రావాలన్నది నా కల. అమ్మ అస్సలు ఒప్పుకోలేదు. చేతి మణికట్టు కోసుకుని చస్తానని బెదిరించింది. తను యాక్టర్స్‌ను వేశ్యలు అని పిలిచేది. నేను కూడా నటిగా మారతానన్న ఆలోచన తట్టుకోలేకపోయింది. చిన్నప్పటినుంచి నేను ఎక్కడా ఎలాంటి రిహార్సల్స్ చేయకుండా ఇంట్లోనే బంధించేది. యాక్టర్స్ అందరూ వేశ్యలూ.. అటువైపే వెళ్లొద్దు అనేది. నాన్న మాత్రం నేనేం చేసినా సపోర్ట్ చేసేవాడు. అలా ఆయన అంగీకారంతో ఎఫ్‌టీఐఐలో చేరాను.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com